మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 278 విశాఖపట్నం, 26 ఆగస్టు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00
Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## పెడనలో సీఎంచే నేతన్న నేస్తం విడుదల



ఏపీలో నాలుగో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం నిధుల్ని సీఎం జగన్ ఇవాళ కృష్ణాజిల్లా పెడనలో విడుదల చేశారు. వరుసగా నాలుగో ఏడాది ఈ నిధుల్ని ప్రభుత్వం లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాల్లోకి పంపింది. ఈ సందర్భంగా లబ్దిదారులు తమకు ఏ విధంగా నేతన్న నేస్తం నిధులు అందుతున్నాయో సీఎం జగన్ సమక్షంలో వివరించారు. జగన్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీఎం జగన్ కీలక ప్రసంగం చేసారు.

రాష్ట్రంలో చేనేత వర్గాలకు ఏటా వైసీపీ సర్కార్ ఇస్తున్న వైఎస్సార్ చేనేత నేస్తం నిధుల్ని సీఎం జగన్ ఇవాళ కృష్ణాజిల్లా పెడనలో విడుదల చేశారు. అనంతరం లబ్దిదారుల్ని ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. స్వాతంత్ర పోరాటంలో కీలకంగా ఉన్న మగ్గాన్ని నమ్ముకుని ఈ పోటీ ప్రపంచంలో బతకడానికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి చూస్తున్నామని సీఎం జగన్ అన్నారు. కానీ అలాంటి చేనేత సోదరుల్ని ఆదుకోవాలనే ఆలోచన గతంలో ఎవరూ చేయలేదన్నారు. తాను మాత్రం చేనేతల్ని ఆదుకునేందుకు నేతన్న నేస్తం అందిస్తున్నట్లు జగన్ తెలిపారు. తన పాదయాత్రలో చేనేతల కష్టాలు విని వారి కోసం ఈ పథకాన్ని రూపొందించినట్లు జగన్ వెల్లడించారు.

గతంలో ఉన్న ప్రభుత్వాలు చేనేతల్ని పట్టించుకోలేదని, ఇప్పుడు ప్రభుత్వం వారిని ఎలా ఆదుకుంటుందో చూడాలని చేనేత కుటుంబాలని జగన్ కోరారు. ప్రభుత్వం నేతన్న నేస్తం ద్వారా ఇస్తున్న ఆర్ధిక సాయంతో జాకార్డ్ లిఫ్టింగ్ మిషన్స్ వంటి ఆధునిక పరికరాలతో తమ మగ్గాల్ని అప్ గ్రేడ్ చేసుకుని కొత్త వస్త్రాల్ని తయారు చేసే అవకాశం చేనేతలకు ఈ పథకం ద్వారా దక్కిందన్నారు. 2018తో పోలిస్తే మగ్గాల అప్ గ్రేడ్ తర్వాత చేనేతల ఆదాయం మూడు రెట్లు పెరిగిందని ప్రతీ అధ్యయనం చెప్తుందని జగన్ గుర్తుచేశారు. ఆప్కో వస్త్రాల్ని వైసీపీ ప్రభుత్వంలో ఆన్ లైన్ ద్వారా విక్రయిస్తున్నట్లు జగన్ గుర్తుచేశారు.

ఇవాళ కేబినెట్లోనూ తొలివిడతలో 56 శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు పదవులు ఇస్తే రెండో విడతకు వచ్చే సరికి 70 శాతం పదవులు వారికి ఇచ్చామని జగన్ తెలిపారు. రెండు కేబినెట్లలోనూ ఐదుగురికి డిప్యూటీ సీఎం పదవులు ఇస్తే ఇవి కూడా బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చామన్నారు. అసెంబ్లీ స్పీకర్ గా బీసీ, మండలి ఛైర్మన్ గా ఎస్సీ, మండలి డిప్యూటీ ఛైర్మన్ గా మైనార్టీ అక్క కనిపిస్తోందని జగన్ తెలిపారు. సామాజిక న్యాయ చరిత్రలో వైసీపీ ప్రభుత్వంలో కొత్త అధ్యాయం మొదలైందన్నారు. రాజ్యసభకు 8 మందిని పంపిస్తే నలుగురు బీసీలేనన్నారు. మండలికి ఎమ్మెల్సీలుగా ఇప్పటివరకూ 32 మందిని పంపితే అందులో 18 మంది బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలేనన్నారు. 98 మందికి మున్సిపల్ పదవులిస్తే బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చింది ఏకంగా 70 పదవులు అన్నారు.

తనకు విపక్షాల మాదిరిగా ఎన్నెన్నో పత్రికలు, టీవీలు లేవని, తనకు ఈనాడు సపోర్ట్ ఉండకపోవచ్చని, ఆంధ్రజ్యోతి తోడు ఉండకపోవచ్చని, టీవీ 5 అండ ఉండకపోవచ్చని, దత్తపుత్రుడి సాయం ఉండకపోవచ్చని, కానీ తనకు దేవుడి దయ,మీ చల్లని దీవెనలు ఉన్నాయని జగన్ తెలిపారు. దేవుడు ఇంకా మంచి చేసే అవకాశం మీ బిడ్డకు ఇవ్వాలని కోరుకోవాలన్నారు. పెడన అభివృద్ధి కోసం మంత్రి జోగి రమేష్ వినతి పత్రం ఇచ్చారని, ఇందులో రోడ్లు, వంతెనలతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయని, రూ.102 కోట్లు అడిగారని, ఈ మొత్తం నిధులు ఇచ్చేందుకు సిద్ధమని సీఎం జగన్ హామీ ఇచ్చారు. మచిలీపట్నం పోర్టుకు కోర్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిసిందన్నారు.

## గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీస్



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్ కేసులో దోషులకు- గుజరాత్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనత పార్టీ ప్రభుత్వం జైలు నుంచి విముక్తి కల్పించడాన్ని నిరసిస్తూ ఉద్యమిస్తోన్న వారికి ఊరట లభించింది. ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులను జారీ చేసింది. వారిని ఎందుకు జైలు నుంచి విముక్తి కల్పించాల్సి వచ్చిందనే విషయాన్ని వివరించాలని ఆదేశించింది. దీనిపై విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది.

గుజరాత్ అల్లర్లలో గ్యాంగ్‌రేప్.. 2002లో గోధ్రా రైలు దగ్ధం అనంతరం గుజరాత్‌లో చోటు చేసుకున్న అల్లర్ల సందర్భంగా బిల్కిస్ బానో అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె అయిదు నెలల గర్భిణి. ఆమె మూడేళ్ల కుమార్తె సహా ఏడుమంది కుటుంబ సభ్యులను అల్లరి మూకలు దారుణంగా హతమార్చాయి. ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాయి. ఈ కేసులో శిక్షను అనుభవిస్తోన్న వారిని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం జైలు నుంచి విడిచిపెట్టింది. స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించింది.

11 మంది దోషులుగా.. బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసిన కేసులో దోషులైన 11 మంది- రాధేశ్యామ్ షా, జశ్వంత్ చతుర్ భాయ్, కేశూభాయ్ వడానియా, బాకాభాయ్ వడానియా, రాజీభాయ్ సోని, రమేష్‌భాయ్ చౌహాన్, శైలేష్ భట్, బిపిన్ చంద్ర జోషి, గోవింద్‌భాయ్, మహేష్ భట్, ప్రదీప్ మోధియాకు 2008 జనవరి 21వ తేదీన సీబీఐ న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. బొంబే హైకోర్టు ఈ తీర్పును సమర్థించింది.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేళ.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని గుజరాత్ ప్రభుత్వం- వారిని సత్ప్రవర్తన గల ఖైదీలుగా గుర్తించి విడుదల చేసింది. సోమవారమే వారు జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి సన్మానించారు. స్వీట్లు పంచిపెట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. దోషులు బ్రాహ్మణులని, సత్ప్రవర్తనతో మెలగడం వల్లే విముక్తి కల్పించినట్లు వివరణ ఇచ్చారు.

సర్వత్రా ఆందోళన వ్యక్తం.. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అత్యంత దారుణకాండకు పాల్పడిన వారిని స్వేచ్ఛాయుత సమాజంలో విడిచి పెట్టడాన్ని స్వాగతించట్లేదంటూ పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ విషయంపై అటు పౌర సమాజం కూడా కదిలింది. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చేయాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

ఉత్తరాలు.. పిటీషన్లు.. ఆరువేల మందికి పైగా రిటైర్డ్ ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు, వేర్వేరు శాఖల్లో పని చేస్తోన్న ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, మానవ హక్కుల కార్యకర్తలు, రచయితలు, చరిత్రకారులు, ఫిల్మ్‌మేకర్స్, జర్నలిస్టులు, మహిళా సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రేపిస్టుల విడుదలపై సీనియర్ అడ్వొకేట్ అపర్ణ భట్ పిటీషన్ దాఖలు చేశారు. మానవ హక్కులతో పాటు సత్ప్రవర్తన గల ఖైదీలను విడుదల చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన మార్గదర్శకాలు కూడా ఉల్లంఘనకు గురయ్యాయని పేర్కొన్నారు.

## బీచ్ శుభ్రత కార్యక్రమంపై మేయర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 26వ తేదీన విశాఖ నగరంలో సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, వెలగపూడి రామ కృష్ణ బాబు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, డిప్యుటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, పశ్చిమ, ఉత్తర నియోజక వర్గ సమన్వయ కర్తలు ఆనందబాబు, కె కె రాజు, కో-ఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేడు నిర్వహించే విశాఖ సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమానికి అందరి సహకారం అవసరమని విశాఖ సముద్ర తీరం మనందరిదని, దానిని కలుషితం కాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనదే అన్నారు. మంచి పర్యావరణాన్ని భావి తరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేదిద్దామని తెలిపారు. విశాఖ కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకు 28 కి. మీ. ల పొడువున బీచ్ పరిశుభ్రత కార్యక్రమం 40 ప్రాంతాలలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేయుచున్నారని తెలిపారు. ఈ మెగా బీచ్ క్లీనింగ్ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం, న్యూయార్క్ ఎన్జీఓ సంస్థ "పార్లే ఫర్ ది ఓషన్" సంయుక్తంగా జివిఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాయని మేయర్ తెలిపారు. ఈ సంస్థ ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసే వస్తువులు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని, తద్వారా ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు.

అనంతరం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా మేయర్, కమిషనర్ ప్లాస్టిక్ నిషేధంపై చేస్తున్న కృషికి అభినందలు తెలిపారు, తన నియోజక వర్గ పరిధిలో ఉన్న ఒక్కొక్క ప్రాంతానికి ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సముద్ర జలాలు కలుషితం వలన జలజీవ రాశులకు హానికరమని తెలిపారు. శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ గత రెండు నెలలు నుండి మేయర్, కమిషనర్ సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిత పై ఎంతో కృషి చేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని, మేము కూడా అందరికీ తెలియపరుస్తున్నామని తెలిపారు. అనంతరం అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం

(మిగతా 2లో)

## పాడేరు సచివాలయ ఉద్యోగులపై కలెక్టర్ అసంతృప్తి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** దుంబ్రిగుడ మండలం కొర్ర సచివాలయంలో అందిస్తున్న రెవిన్యూ సేవలు సరిగా అందించటం లేదని కలెక్టర్ సుమిత్ కుమార్ అసంతృప్తి వ్యక్త పరిచారు. సచివాలయం నుండి గత మూడు నెలలుగా ఒక్క మ్యుటేషన్ కుడా నిర్వహించకపోవటం పట్ల అసహనం వ్యక్తపరిచిన కలెక్టర్ సంబంధిత విఆర్ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేసారు. గురువారం కలెక్టర్ దుంబ్రిగుడ మండలంలోని కొర్ర సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న నూతన సచివాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ మరో రెండు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసి అద్దె భవనం నుండి సచివాలయంకు తరలించాలని కాంట్రాక్టర్ ను, సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలో అనేక మందికి రేషన్ కార్డులు లేకపోవటాన్ని తెలుసుకున్న కలెక్టర్ అందుకు మ్యుటేషన్లు జరగపోవటమే కారణమని గుర్తించారు. ఈ నేపథ్యంలో విఆర్ఒకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయ సమయంలో కార్యాలయంలోనే ఉండాలని, కార్యాలయ పని మీద బయటకు వెళ్తే తప్పనిసరిగా మూవ్మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

సచివాలయంలోని మహిళా పోలీసులు అంగన్వాడి కేంద్రాలను తరచూ సందర్శించి పిల్లల పెరుగుదలను సంబంధిత యాప్ లో నమోదు చేయాలని

(మిగతా 2లో)

## శుక్రవారం ముఖ్యమంత్రి పాల్గొనే బీచ్ పరిశుభ్రత ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ బీచ్ పరిశుభ్రత కార్యక్రామం ఏర్పాటులలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆర్. కె. బీచ్ పరిసర ప్రాంతాలలోను, ఎ. యు. కన్వెన్షన్ హాలు తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగర సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమంలో ఎటువంటి లోటు పాటులు లేకుండా ఏర్పాటుచేయాలని, సూచించిన ప్రతీ ప్రాంతంలో రిజిస్ట్రేషన్, అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను స్వయంగా అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వాలంటీర్లు ఉదయం 5.30 గంటల నుండి 8 గంటల వరకు వారికి కేటాయించే ప్రాంతంలో పాల్గొనే విధంగా ఆయా ప్రాంతాల పర్యవేక్షకులు పర్యవేక్షించాలని తెలిపారు. ఒక్క రోజు పరిశుభ్రత కార్యక్రమంతో భావితరాలకు భవిష్యత్తును సూచించే విధంగా అందరూ పాల్గొని విశాఖ పట్నం ఖ్యాతిని పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)

## ఈనెల 27వ, 28వ తేదీల్లో ప్రధానమంత్రి గుజరాత్‌లో పర్యటన



**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 27వ మరియు 28వ తేదీల లో గుజరాత్ ను సందర్శిం చనున్నారు. ఆగస్టు 27వ తేదీ నాడు సాయంత్రం సుమారు అయిదున్నర గంటల వేళ కు ప్రధాన మంత్రి అహమదాబాద్ లోని సాబర్ మతీ నదీముఖం వద్ద జరిగే ఖాదీ ఉత్సవ్ ను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆగస్టు 28వ తేదీ నాడు సుమారు ఉదయం 10 గంటల వేళ కు భుజ్ లో స్మృతీ వన్ మెమోరియల్ ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. అటు తరు వాత, మధ్యాహ్నం పూట సుమారు 12 గంటల వేళ కు భుజ్ లోనే వేరు వేరు అభివృద్ధి పథకాల ను ప్రధాన మంత్రి ప్రారంభించడంతో పాటుగా కొన్ని పథకాల కు శంకుస్థాపన కూడా చేయనున్నారు. సాయంత్రం పూట ఇంచుమించు 5 గంటల వేళ కు గాంధీనగర్ లో జరిగే ఒక కార్యక్రమం లో ప్రధాన మంత్రి పాల్గొని, జన సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు, ఈ కార్యక్రమాన్ని భారతదేశం లో సుజుకీ యొక్క ప్రవేశాని కి 40 సంవత్సరాలు అయినందుకు గుర్తు గా నిర్వహించడం జరుగుతున్నది.

ఖాదీకి ప్రజల లో మరింత ఆదరణ లభించేటట్లు చూడడం, ఖాదీ ఉత్పాదన ల పట్ల చైతన్యాన్ని వ్యాప్తి చేయడం, మరి అదే విధం గా యువతీ యువకుల లో ఖాదీ వినియోగాన్ని ప్రోత్సహించడం కోసం ప్రధాన మంత్రి నిరంతరం పాటుపడు తున్నారు. ప్రధాన మంత్రి ప్రయాసల ఫలితం గా, 2014 వ సంవత్సరం నుంచి భారతదేశం లో ఖాదీ అమ్మ కాలు నాలుగింతల వృద్ధి ని నమోదు చేశాయి. కాగా గుజరాత్ లో, ఖాదీ విక్రయాలు పెద్ద ఎత్తున ఎనిమి దింతల వృద్ధి ని నమోదు చేయడం జరిగింది.

ఖాదీ కి మరియు స్వాతంత్ర్య పోరాటం జరిగిన కాలం లో ఖాదీ యొక్క ప్రాముఖ్యత కు నమస్సుల ను అర్పించడం కోసం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగం గా ఖాదీ ఉత్సవ్ ను ఒక విశిష్ట కార్య క్రమం గా ఏర్పాటు చేయడమైంది. ఈ ఖాదీ ఉత్సవ్ ను అహమదాబాద్ లోని సాబర్ మతీ నదీముఖం వద్ద నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో గుజరాత్ లోని వివిధ జిల్లాల లకు చెందిన 7500 మంది మహిళా ఖాదీ చేతి వృత్తి పని వారు ఒకే ప్రదేశం లో ఏక కాలం లో చరఖా ను తిప్పి నూలు ను వడికే పని ని చేయనున్నారు. ఇదే కార్యక్రమం లో 'చరఖాల పరిణామ క్రమాన్ని' కళ్ళకు కడుతూ, 1920వ దశాబ్ది మొదలుకొని వేరు వేరు తరాల లో 22 చరఖాల ను ఉపయోగించిన ఘట్టాల తో ఒక ప్రదర్శన ను నిర్వహించనున్నారు. స్వాతంత్ర్య పోరాటం జరిగిన కాలం లో ఉపయోగించిన చరఖా లకు ప్రతీక గా నిలచినటువంటి "యర వాడ చరఖా" కూడా ఈ ప్రదర్శన లో భాగం కానుంది. ఈ రోజు కు కూడా ఉపయోగం లో ఉన్నటువంటి నవీన సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన చరఖా లు, నూతన మార్పుచేర్పుల కు లోనైన చరఖా లు ఈ ప్రదర్శన లో కొలువుదీరుతాయి. పొందూరు ఖాదీ తయారీ ని గురించిన ఒక ప్రత్యక్ష ప్రదర్శన ను కూడా ఈ సందర్భం లో చేపడతారు. ఈ కార్యక్రమం లో భాగం గా, గుజరాత్ రాజ్య ఖాదీ గ్రామోద్యోగ్

(మిగతా 2లో)

## కరాటే ఛాంపియన్ షిప్ కు విశాఖ నుంచి క్రీడాకారుల ఎంపిక



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని క్రీడాకారులు విశాఖ ఖ్యాతిని పెంచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం రెండవ జోన్ పరిధిలోని 12 వ వార్డు , పెదగదిలి లోని ఆమె క్యాంపు ఆఫీసు లో కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపికైన బాలబాలికలకు టీ షర్టులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన కర్ణాటకలోని శివ గామ్ నెహ్రూ ఇండోర్ స్టేడియం లో జరిగే ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2022 కు విశాఖ నగరం నుండి 20 మంది బాల బాలికలు ఎంపిక అవ్వడం శుభ పరిణామమని, ఎంతో స్ఫూర్తి తో చాంపియన్ పాల్గొని విశాఖ నగరానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఎన్. ఎస్. కె. ఏ. కరాటే అసోసియేషన్ నుంచి 20 మంది బాల బాలికలు ఎంపికవ్వడం పట్ల ఆ సంస్థ చీఫ్ ఇన్స్ట్రక్టర్ పి.వి.రమణ మూర్తినే అభినందించారు. అనంతరం బాల బాలికలకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటి మాస్టర్ కె. చిన్నారావు, ఏం . నూక రాజు, పి .ఎం. దినేష్, సరస్వతి, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలి లో వినాయక చవితి పందిరి రాట మహోత్సవం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు పరిధిలో గల పెదగదిలి ప్రాంతంలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక చవితి పందిరాట మహోత్సవం వేదమంత్రాలతో విశేష పూజా కార్యక్రమాలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తామని సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వంశీకృష్ణ యువసేన ధూళి రఘు, బొట్ట కనకరాజు చల్లా రాజు, ఒమ్మి వెంకటి, కడుపుట్ల అప్పారావు, ఒమ్మి అప్పలరాజు, మగడ రమేష్, పంచదార్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ అండ్ ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన సదస్సు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకినాడ లోని ఏపీఎస్పీ 3వ బెటాలియన్ సిబ్బంది మరియు ఆఫీసర్లకు కాకినాడ ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అండ్ ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ అవగాహన సదస్సులో భాగంగా నిత్యం జరుగు రోడ్డు ప్రమాదాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ అడిషనల్ ఎస్పీ అర్జున్ గారు కాకినాడ ట్రాఫిక్ డిఎస్పి శ్రీ పడాల మురళీకృష్ణ రెడ్డి గారు,అసిస్టెంట్ కమాండెంట్ ట్రాఫిక్ 2 సిఐ చైతన్య కృష్ణ, ఏపీఎస్పీఆర్ఐ రఘుబాబు, సురేష్ , ఇతర అధికారులు , 250 మంది సిబ్బంది పాల్గొన్నారు, హెల్మెట్ యొక్క ఆవశ్యకత, సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ అనే అంశాల మీద ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

# ఘనంగా సురేంద్ర జన్మదిన వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన నాయకుడుతెలుగుదేశం రాష్ట్ర బీసీ సాధికారిక కమిటీ కన్వీనర్ మల్ల సురేంద్ర అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ,అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు కొనియాడారు. పార్టీలో నాయకుడు కార్యకర్త అనే భేద లేకుండా అందర్నీ ఒకే విధంగా గౌరవించే క్రమశిక్షణ గల నాయకుడు సురేంద్ర అని వారన్నారు. భవిష్యత్తులో సురేంద్ర ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ తమ ప్రసంగంలో సురేంద్ర పార్టీ కోసం చేస్తున్న సేవలను ప్రశంసించారు. సురేంద్ర యువతకు ఆదర్శప్రాయుడని ఆయన అన్నారు. సురేంద్రకు అండగా తామంతా ఉంటామన్నారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ పల్లా శ్రీను గోవింద సత్యనారాయణ చేతుల మీదుగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ కవి కురస నరసింహనాయుడు సినీ నటుడు శాంతి చంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సురేంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు అనకాపల్లి పట్టణంతో పాటు కసింకోట అనకాపల్లి మండలం నుండి శ్రేణులు తరలివచ్చారు. కార్యక్రమంలో 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీల బాబు మాజీ ఎంపీపీ కొణతాల సావిత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులుకొణతాల శ్రీనివాసరావు, పోలవరపు త్రినాధ రావు, కాయల మురళి, సినీ ఎగ్జిబిటర్ మల్ల నర్సింగరావు, వైభవ్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు. సురేంద్ర జన్మదిన సందర్భంగా స్థానిక గవరపాలెం సత్యసాయిబాబా మందిరం వద్దసురేంద్ర మిత్రమండలి ఆధ్వర్యంలో సినీ పాత్రికేయుడు పాలమర శెట్టి చందు, కాండ్రేగుల సీతారాం బాబ్జి, మల్ల సూరిబాబు పేదలకు భోజన పొట్లాలు పంపిణీ చేశారు

# 30, 1 తేదీల్లో స్పందన శిక్షణా తరగతులు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** స్పందన వినతులు పరిష్కారంపై ఆగస్టు 30, సెప్టెంబరు 1వ తేదీన రెండు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్పందన పరిష్కారంపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురువారం సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో గ్రామ, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో శిక్షణా తరగతులు నిర్వహించాలని అన్నారు. శాఖల వారీగా ఎక్కువగా వచ్చే వినతులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. వాటిని పక్కాగా, నాణ్యతతో పరిష్కారానికి సమగ్రమైన శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన చెప్పారు. శిక్షణ అనంతరం స్పందన వినతులు పరిష్కారంలో సంతృప్తికర వాతావరణం రావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. స్పందన ప్రజల హృదయ స్పందనగా భావించి వాటి పరిష్కారంలో చొరవ చూపి సంతృప్తి చెందాలని ఉద్బోధించారు. అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని తద్వారా వారి సమస్య పూర్తిగా అర్థం అవుతుందని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో శాఖలు చేపడుతున్న చర్యలను గ్రామ, వార్డు సచివాలయం స్థాయి నుండి స్వయంగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి సిబ్బంది నుండి అందరికీ స్పష్టమైన దిశానిర్దేశం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్, ఏపీఎంఎస్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాల్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు-నేడు కింద చేపట్టిన మరమ్మతులు, ఆధునికీకరణ తదితర పనుల పురోగతిపై కాకినాడ కలెక్టర్ డా.కృతికా శుక్లా..జిల్లా వైద్య విధాన పరిషత్, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించారు.

తునిలోని 100 పడకల ఏరియా ఆసుపత్రి ఆధునికీకరణ, ఏలేశ్వరం సీహెచ్‌సీ సామర్థ్యాన్ని 30 పడకల నుంచి 50 పడకలకు పెంపుతో పాటు పెదపూడి సీహెచ్‌సీ, జగ్గంపేట సీహెచ్‌సీ, తాళ్లరేవు సీహెచ్‌సీ, ప్రత్తిపాడు సీహెచ్‌సీ, రౌతులపూడి సీహెచ్‌సీ తదితర ఆసుపత్రుల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా ప్లంబింగ్, ఎలక్ట్రీఫికేషన్, లీకేజీలపై దృష్టి పెట్టాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ డా.పీవీ విష్ణువర్ధిని, ఏపీఎంఎస్ఐడీసి ఈఈ కె.సీతారామరాజు, ఏపీఎంఎస్ఐడీసి డీఈలు ఎన్ఎస్. చక్రవర్తి, బి.రుసేంద్రుడు, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు.

| | |
|---|---|
| పంచాంగం | శుక్రవారం 26-8-2022<br>శుభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం వర్ష రుతువు<br>శ్రావణ మాసం |

తిథి : చతుర్ధశి మ. 12.24 త. అమావాస్య

నక్షత్రం : ఆశ్లేష సా. 06.30

వర్జ్యం : ఉ. 06.13ల 07.58వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


## నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కంటి చూపు లేక చీకట్లోనే ఉండిపోతున్న కార్నియల్ అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల (ఆగస్టు 25- సెప్టెంబర్ 8) సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన నేత్రదాన అవగాహన ప్రచార సామగ్రిని కాకినాడ ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా.. డా. బాదం బాలకృష్ణ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేత్రదానం ప్రాధాన్యతను ప్రజలందరికీ తెలియజేసేందుకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను నేత్రదానానికి సన్నద్ధం చేయడం, నేత్ర దానాన్ని కుటుంబ ఆచారంగా మార్చుకొని ఆచరించేలా చేసేందుకు ఈ కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నేత్ర దానానికి ముందుకొచ్చి.. మరణానంతరం తమ నేత్రాల దానానికి సమ్మతించాలన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములైన బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ఆసుపత్రులు వంటి ముఖ్య ప్రాంతాల్లో నేత్రదానంపై అవగాహన పెంచడానికి అధికారులు, ఐ బ్యాంక్ సిబ్బంది కృషిచేయాలని సూచించారు.

బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు సెక్రటరీ డా. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలు అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలని కోరారు. ఇప్పటి వరకు ఐ బ్యాంకు ద్వారా 6,072 కార్నియాలు సేకరించి ఉపయోగించినట్లు తెలిపారు. విద్యాలయాలు, ముఖ్య ప్రదేశాలలో నేత్రదాన అవగాహన శిబిరాలు, లఘు చిత్రాల ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా. పి.మల్లిఖార్జునరాజు, 'ఐ' బ్యాంక్ ఛైర్మన్ దాకమర్రి శంకరరావు, కోశాధికారి దాసరి సాయికృష్ణ, 'ఐ' బ్యాంక్ మేనేజర్ నానాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## బీచ్ శుభ్రత కార్యక్రమంపై మేయర్ సమీక్ష

వలన నగర ఖ్యాతి పెంచుకోగలుగుతున్నమన్నారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జరగబోయే సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా మనం భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీఓలు, కాలేజీలు, ప్రభుత్వ సంస్థలు, స్టేక్ హోల్డర్స్ అందరూ పాల్గొని సముద్ర ప్రాంతంలో వ్యర్ధాలను వెలికి తీసి మన పర్యావరణాన్ని పరిరక్షించడానికి భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. మన భారతదేశంలో ప్లాస్టిక్ ను సేకరించి 3R కాన్సెప్ట్ మనం ఉపయోగిస్తున్నామన్నారు. కానీ అమెరికాకు చెందిన "పార్లే ఫర్ ది ఓషన్" అనే ఎన్జీవో సంస్థ వారు AIR ( Avoid Intercept Redisgn) కాన్సెప్ట్ ను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. సముద్రం నుండి ఆక్సిజన్ 60 శాతం మనకి అందుతుందన్నారు.

అందువలన సముద్రంలో వ్యర్ధాలను వెలికి తీసినట్లైతే, మానవ మనుగడకు, జలజీవులకు మంచి వాతావరణం చేకూర్చగలమన్నారు. భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్ధాలను సేకరించే అమెరికా ఎన్జీఓ సంస్థ పార్లే ఫర్ ది ఓషన్ మన విశాఖ నగరంలో పరిశ్రమను నెలకొల్పనున్నారు. మన విశాఖ నగరంలో చేపట్టిన ప్లాస్టిక్ నిషేధానికి చేయూతను అందిస్తూ, కేంద్ర ప్రభుత్వం వారు కూడా సముద్ర తీర ప్రాంతంలో వ్యర్ధాలను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా విశాఖ నగరంలో కిక్ స్టార్ట్ కార్యక్రమంగా నేడు చేపట్టబోతున్నామన్నారు. ఈ సముద్ర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమంలో ప్రస్తుతానికి ఇజ్రాయిల్ లో 16 వేల మందితో ఈ కార్యక్రమం చేపట్టి రికార్డును నెలకొల్పిందన్నారు. ఆ రికార్డును అధిగమించేందుకు విశాఖ నగరంలో 25వేల మందితో 40 ప్రాంతాల్లో 28 కిలోమీటర్ల మేర కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విశాఖ నగరం, వండర్ బుక్, లిమ్కా బుక్, గిన్నిస్ బుక్, వరల్డ్ రికార్డు ను సాధించే ప్రయత్నం జివిఎంసి చేస్తుందన్నారు. ప్రతి 500 మీటర్ల కి ఒక పరిశుభ్రత ప్రాంతాన్ని సూచించడం అయినది అన్నారు. నగరంలో చాలా పరిశ్రమలు, పలు సంస్థలు బీచ్ తీరంలో కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావడం ఆదర్శనీయమన్నారు. సూచించిన ప్రతి ప్రాంతంలో వ్యర్ధాల సేకరణకు కావలసిన గ్లౌజులు, టీ షర్టు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే కాకుండా, సేకరించిన వ్యర్ధాలను అక్కడ ఏర్పాటు చేసిన వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేసి, వాటిని వేరు చేసేందుకు నగరంలో ఉన్న ఎమ్మెస్ ఎఫ్ లకు పంపించి , వచ్చిన వ్యర్థాలను రీసైక్లింగ్ చేయుటకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా కూడా ప్లాస్టిక్ తో కూడిన ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగులు ప్రదర్శించరాదన్నారు. క్లాత్ బ్యానర్లే వినియోగించాలని కమిషనర్ అందర్నీ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అందరూ పాల్గొని విశాఖ నగర ఖ్యాతికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి కోరారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాడేరు సచివాలయ ఉద్యోగులపై కలెక్టర్ అసంతృప్తి

ఆదేశించారు. పంచాయతి కార్యదర్శి తరచూ పాటశాలలు, అంగన్వాడి కేంద్రాలు సందర్శించి నివేదికలు సమర్పించాలన్నారు. అదేవిధంగా నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలన్నారు.

ఈ పర్యటనలో దుంబ్రిగుడ సర్పంచ్, ఇఒఆర్డి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం ముఖ్యమంత్రి పాల్గొనే బీచ్ పరిశుభ్రత ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు కృష్ణా రావు, కార్యనిర్వాహక ఇంజనీరు వెంకట రమణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27వ, 28వ తేదీల్లో ప్రధానమంత్రి గుజరాత్‌లో పర్యటన

బోర్డుకు నూతనంగా నిర్మాణం జరిగిన కార్యాలయ భవనాన్ని, అలాగే సాబర్ మతీ ప్రాంతం లో ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ని కూడా ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు.

**భుజ్ లో ప్రధాన మంత్రి:** భుజ్ జిల్లా లో స్మృతి వన్ మెమోరియల్ ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. స్మృతి వన్ అనేది ప్రధాన మంత్రి స్వయం గా రూపుదిద్దిన ఒక విశిష్టమైనటువంటి కార్యక్రమం. దీనిని 2001వ సంవత్సరం లో భుజ్ కేంద్ర స్థానం గా సంభవించిన భూకంపం లో సుమారు 13,000 మంది ప్రాణాలు కోల్పోయినటువంటి ఘటన అనంతరం అక్కడి ప్రజలు ప్రదర్శించిన ధీరత్వ భావన ను ఒక ఉత్సవం గా జరుపుకోవడానికి గాను దాదాపుగా 470 ఎకరాల విస్తీర్ణం లో నిర్మించడమైంది. ఈ స్మారకం లో భూకంప ఘడియల లో ప్రాణాల ను కోల్పోయిన వ్యక్తుల పేరుల ను ప్రదర్శించడం జరుగుతున్నది.

అత్యాధునికమైనటువంటి స్మృతి వన్ భూకంప సంగ్రహాలయాన్ని ఏడు ఇతివృత్తాలు ఆధారంగా చేసుకొని ఏడు బ్లాకుల వలె ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఏడు ఇతివృత్తాల లో పునర్ జన్మ, పునర్ ఆవిష్కరణం, పునరుద్ధరణ, పునర్ నిర్మాణం, పునరాలోచన, పునరుజ్జీవం మరియు పునర్ నవీకరణ లు భాగం గా ఉన్నాయి. ఒకటో బ్లాకు భూమి యొక్క పరిణామ క్రమాన్ని మరియు విధ్వంసం జరిగిన ప్రతిసారీ దాని ప్రభావాన్ని అధిగమించిన ధరణి యొక్క సామర్థ్యాన్ని అభివర్ణించేది గా ఉంటుంది. రెండో బ్లాకు గుజరాత్ యొక్క స్థలాకృతి ని మరియు ఆ రాష్ట్రం లో సంభవించిన వివిధ ప్రాకృతిక విపత్తుల ను కళ్ళకు కట్టేదిగా ఉంటుంది. మూడో బ్లాకు 2001వ సంవత్సరం లో సంభవించిన భూకంపం వెనువెంటనే అక్కడి స్థితిగతుల ను చూపరుల కు తెలియజేస్తుంది. ఈ బ్లాకు లోని చిత్రశాలలు వ్యక్తుల తో పాటు, సంస్థ లు చేపట్టిన భారీ సహాయక ప్రయాసల ను వివరిస్తాయి. నాలుగో బ్లాకు గుజరాత్ యొక్క సాఫల్య గాథల ను, గుజరాత్ లో జరిగిన పునర్ నిర్మాణ కార్యక్రమాల ను వర్ణిస్తుంది. అయిదో బ్లాకు వేరు వేరు విధాలైన విపత్తుల ను గురించి సందర్శకులు అవగాహన ను ఏర్పరచుకొనడం తో పాటు ఏకాలంలో ఎటువంటి విపత్తు ఎదురైనప్పటికీ అందుకు సన్నద్ధం గా ఎలా ఉండాలి అనేది చెబుతుంది. ఆరో బ్లాకు ఒక సిమ్యులేటర్ సహాయం తో భూకంపం తాలూకు అనుభవాన్ని గ్రహించడం లో మనకు తోడ్పడుతుంది. ఒక 5డి సిమ్యులేటర్ లో సందర్శకునికి / సందర్శకురాలి కి ఇంత పెద్ద స్థాయి లో ఒక విపరిణామం సంభవించినప్పుడు పరిస్థితులు ఎలా ఉంటాయి అనేది తెలియజెబుతుంది. ఇక ఏడో బ్లాకు లో ప్రజలు విగతజీవుల ను స్మరించుకొంటూ, వారికి శ్రద్ధాంజలి ని సమర్పించడానికని ఒక ప్రత్యేక స్థలాన్ని నిర్దేశించడం జరిగింది.

దాదాపు గా 4400 కోట్ల రూపాయల విలువ కలిగిన అనేక పథకాల ను ప్రధాన మంత్రి భుజ్ లో ప్రారంభించడంతో పాటు కొన్ని పథకాల కు శంకుస్థాపన కూడా చేయనున్నారు. సర్ దార్ సరోవర్ ప్రాజెక్టు లో ఒక భాగం గా ఏర్పాటు చేసిన కచ్ఛ్ బ్రాంచ్ కెనాల్ ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఈ కాలవ మొత్తం పొడవు సుమారు 357 కిలో మీటర్ లుగా ఉంది. ఇదే కాలవ లో ఒక భాగాన్ని 2017వ సంవత్సరం లో ప్రధాన మంత్రి ప్రారంభించ గా, మిగతా భాగాన్ని ప్రస్తుతం ఆయన ప్రారంభించనున్నారు. ఈ కాలవ కచ్ఛ్ లో సేద్యపు నీటి సదుపాయాన్ని సమకూర్చడం లో సాయపడటమే కాకుండా కచ్ఛ్ జిల్లా లోని మొత్తం 948 పల్లె ప్రాంతాల కు మరియు 10 పట్టణ ప్రాంతాల కు తాగునీటి ని అందించనుంది. ప్రధాన మంత్రి ప్రారంభించనున్న వివిధ పథకాల లో మరికొన్ని ఏవేవి అంటే, వాటిలో సర్ హద్ డెయిరి కి చెందిన కొత్త ఆటోమేటిక్ మిల్క్ ప్రాసెసింగ్, ప్యాకింగ్ ప్లాంటుబీ భుజ్ లోని రీజనల్ సైన్స్ సెంటర్‌బీ గాంధీధామ్ లోని డాక్టర్ బాబా సాహెబ్ ఆంబేడ్ కర్ కన్ వెన్షన్ సెంటర్‌బీ అంజర్ లోని వీర్ బాల్ స్మారక్‌బీ భుజ్ లోని నఖత్ రాణా లో 2 సబ్ స్టేశన్ లు మొదలైనవి ఉన్నాయి. ప్రధాన మంత్రి 1500 కోట్ల రూపాయల కు పైచిలుకు విలువ కలిగిన అనేక పథకాల కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వాటిలో భుజ్ - భీమసర్ రోడ్డు ప్రాజెక్టు కూడా ఒకటి గా ఉంది.

**గాంధీ నగర్ లో ప్రధాన మంత్రి:** భారతదేశం లో సుజుకీ కి 40 సంవత్సరాలు అయిన సందర్భాని కి గుర్తు గా గాంధీనగర్ లోని మహాత్మ మందిర్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమం లో భాగం గా ప్రధాన మంత్రి భారతదేశం లో సుజుకీ గ్రూపున కు చెందిన రెండు కీలకమైన పథకాలు.. గుజరాత్ లోని హన్ సల్ పుర్ లో ఏర్పాటు చేసిన సుజుకీ మోటార్ గుజరాత్ ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ తయారీ కేంద్రం తో పాటు హరియాణా లోని ఖార్ ఖోడా లో త్వరలో రూపుదిద్దుకోనున్న మారుతీ సుజుకీ వాహన తయారీ కేంద్రం.. ఉన్నాయి.

గుజరాత్ లోని హన్ సల్ పుర్ లో ఏర్పాటు అయ్యే సుజుకీ మోటార్ గుజరాత్ ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కేంద్రాన్ని ఇంచుమించు 7300 కోట్ల రూపాయల పెట్టుబడి తో నిర్మించనున్నారు. ఇక్కడ విద్యుత్తు వాహనాల కోసం అవసరమయ్యే అధునాతన కెమిస్ట్రీ సెల్ బ్యాటరీల ను ఉత్పత్తి చేస్తారు. హరియాణా లోని ఖార్ ఖోడా లో ఏర్పాటయ్యే వెహికల్ మేన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ లో ఒక్కో సంవత్సరం లో 10 లక్షల ప్రయాణికుల వాహనాల ను ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రపంచం లో ఒక ప్రదేశం లో ప్రయాణికుల వాహనాల ను తయారు చేసే అతి పెద్ద కేంద్రాలన్నిటి లో ఇది ఒక కేంద్రం గా ఉంటుంది. ఈ ప్రాజెక్టు లో ఒకటో దశ ను 11,000 కోట్ల రూపాయల పైచిలుకు పెట్టుబడి తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 26-8-2022

## ఈరోజు నుంచి మరో కోణంలో చూద్దాం

జీవితంలోంచి దువ్వెన అనే వస్తువును తీసేయ్.

అపుడు ఏం జరుగుతుంది?

నువ్వు జడలు కట్టిన జుట్టుతో భయంకరంగా ఉంటావు.

నీ జీవితంలోంచి అద్దం అనే వస్తువును తీసేయ్.

తర్వాత నిన్ను నువ్వే చూసుకోలేనంత అసహ్యంగా ఉంటావు.

ఒక్కరోజు ఫ్యాన్ లేకపోతే నిద్ర రాక మరుసటి దినం ఏపనీ సక్రమంగా చెయ్యలేవు.

నీ జీవితాన్నే అందంగా, సౌఖ్యంగా చేస్తూన్న ఇలాంటి చిన్న చిన్న వస్తువులకు నువ్వెప్పుడైనా థాంక్స్ చెప్పావా

మూడు పూటలూ నీకు సకాలంలో తిండి ఏర్పాటు చేస్తున్న నీ తల్లికో లేక నీ భార్యకో ఒక్క రోజైనా థాంక్స్ చెప్పావా

మూడు నిముషాలపాటు చెట్లు స్ట్రైక్ చేస్తే భూమండలం అంతా శవాల దిబ్బ ఐపోతుంది.

చెట్టు యొక్క దయా దాక్షిణ్యాలపై బతుకుతున్న నీవు ఒక్క రోజైనా ఏ చెట్టునైనా ప్రేమగా స్పర్శిస్తూ థాంక్స్ చెప్పావా?

ఎండకూ, వానకూ, అమ్మకూ, నాన్నకూ నిన్ను ఆనందంగా ఉంచుతున్న ఈ ప్రకృతి గురువుకు నువ్వు తినే తిండికి ఎప్పుడైనా థాంక్స్ చెప్పావా.

అంటే నీకు తీసుకోడమే తప్ప ఇవ్వడం రాదన్నమాట!

సత్యం ఏమిటంటే ఇస్తేనే తిరిగి లభిస్తుంది.

నిజానికి పై వస్తువులేవీ నీ దగ్గరనుండీ ఏమీ ఆశించకుండా... నిస్వార్థంగా....ఎన్నో యుగాలుగా సేవ చేస్తున్నాయి.

నీకు సౌఖ్యాన్ని ఇచ్చిన ప్రతీ ఒక్క వస్తువుకు మనసులో కృతజ్ఞత సమర్పించి చూడు!

నీ మనసు పవిత్రతతో కడిగివేయబడి నిష్కల్మషం ఐపోతుంది.

ఇదే అంతః శుద్ధి!

ఇదే పవిత్రత!

ఇదే దైవత్వం!

ఇలాగే స్వచ్ఛతను సాధించాలి.

సృష్టిలో స్వచ్ఛమైన ప్రతిదీ అత్యంత శక్తి కల్గివుంటుంది.

ప్రతీ రోజూ నీకు సహాయం చేస్తున్న ప్రతీ వస్తువూ, మనిషి, జంతువు, ప్రకృతి.. ఇలా అన్నిటికీ హృదయంలో నిండుగా కృతజ్ఞత ప్రకటించడం సాధన చేయాలి.

ఇది నీకు మరో ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది.

# పోలవరం ముంపు బాధితులకు ఆదుకోవాలి

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** జూలై 11న వచ్చిన వరదల నుండి ప్రజలు ఇంత వరకు కోలుకోలేదు .ప్రభుత్వ సహాయం అరకొరగా ఉంది.వరదబాదితులకు ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.

పోలవరం నిర్మాణంలో అవకతకలు వల్ల ముంపు పెరిగి ప్రజలు తీవ్రమైన ఈబ్బందులు పడుతున్నారు.

గోదావరి వరద బాధితుల న్యాయ మైన డిమాండ్స్ తక్షణమే పరిస్కరించలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది పోలరం ప్రాజెక్టు కింద మొత్తం 8మండలల్లోని 222 పంచాయితీలో 373 గ్రామాలు సంపూర్ణంగా మునుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

ఈమొత్తం గ్రామంలో 10,6,006 కుటుంబాలు నిర్వాసితులు గా తెల్సారు.ఇది చాల కాలంగా చెబుతున్న లెక్క కానీ వాస్తవంలో దాదాపు మరో అడనంగ 100 గ్రామాలు పైగానే మునుగుతాయియని ఇటీవల వచ్చిన వరదలు రుజువు చేస్తుంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రజలు విన్నపాలు పట్టించు కోకుండ ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టారు.

ప్రభుత్వం 45 వ కాంటురులో చేర్సిన గ్రామాలు,అసలు ముంపు జాబితాలో లేని గ్రామాలు కూడ 2019 నుండి వచ్చిన వరదల్లో ఈ గ్రామాలు మునిగిపోయాయి, పునరావాసం, పునరావాస ప్యాకేజీ పూర్తిగా అమలు జరిపెంతవరకు ఎలాంటి ప్రాజెక్టు నిర్మాణం చేట్టావద్దని ప్రజలు,నిపుణులు, న్యాయ స్థానాలు తీర్పు చెప్పిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా, చట్టవిరద్ధంగ నిర్మాణం చేపట్టరు పునరావాసనికి కేంద్రం నిధులు ఈవ్వకుండ తమ బాధ్యతల నుండి తప్పుకుంది రాష్ట్ర ప్రభుత్వామ్ కేంద్ర నిధులు కోసం పోరాడకుండా గిరిజన ప్రజలను వరదల్లోముంచేస్తుంది.

తక్షణమే నిర్వాసితులకు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండ 6వీలిన మండలాల్లో పోలవరం,దేవిపట్నం,మండలాల్లో 2013 ప్రాజెక్టు నిర్వాసితుల చట్టం,పూర్తి స్థాయి ప్యాకేజీ అమలు జరిపి పునరావాసం కల్పించాలి.

పూర్తి పునరావాసం కల్పించే లోపు ప్రతికుతుంబానికి నెలకి 25కేజీ ల బియ్యం,కందిపప్పు నిత్యావసర వస్తువులు,మంచినునే,కిరోసిన్, మరియు నెలకి ఐదు వేలు రూపాయిలు కుటుంబ ఖర్సులు నిమిత్తం ఈవ్వలి వరద నష్టం



వెంటనే ఎన్యుమరేషన్ చెయ్యాలి,పూర్తిగా నష్టపోయిన ఇంటికి 3లక్షలు,పాక్షికంగా నష్టపోయిన ఇంటికి వొక లక్ష మంజూరు చెయ్యాలి తాత్కాలికంగా గుడారాలు,షెడ్లు నిర్మాణానికి సామగ్రి ఈ, ప్రతికుటు తుంబనికి తర్పిన్లు,దోమతెరలు. అందించాలి.

అన్నిగ్రమములో పారిశుధ్యం,చాంచర వైద్య శిబిరాలు నిర్వహించాలి. పంటలు, పశువులు నష్టం ఏన్యుమరేషన్ చేసి నష్టరిహారాన్ని, పశుగ్రాసం సరపర చెయ్యాలి ప్రతి ముంపు గ్రామానికి,లంక గ్రామాలు రక్షిత మంచినీరు సరఫరా చెయ్యాలని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లోసురెంద్ర డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం అరకు మండల కార్యదర్శి పి.రామన్న, గిరిజన సంఘం మండల నాయకులు బి.దశరథ్, ఎస్. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న నేస్తంలో భాగంగా చేనేత పనివారికిరూ.64.32 లక్షలు విడుదల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 268 మంది చేనేత పని వారికి నాలుగవ విడత "నేతన్న నేస్తం" పథకంలో రూ.64 లక్షల 32 వేలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు వైయస్సార్ జగనన్న నేస్తం చెక్కును అందజేశారు. నాలుగు సంవత్సరాలుగా ఈ పథకంలో 1174 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 81 లక్షల 76 వేలు ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. సొంత మగ్గం కలిగి ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ.24 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 50 సంవత్సరాలు నిండిన 2747 మంది చేనేత కార్మికులకు చేనేత మరియు జౌళి శాఖ ద్వారా నెలకు రూ. 2,500/- చొప్పున మొత్తం రూ.68 లక్షల 67 వేల 500 అందిస్తున్నారన్నారు. 'ముద్ర' పథకంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 29 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల 50 వేలు 20 శాతం మార్జిన్ మనీ గా అందజేసినట్లు చెప్పారు.

అంతకుముందు కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం తోటమూల గ్రామంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న నేతన్న నేస్తం బహిరంగ సభ ప్రత్యక్ష ప్రసారాన్ని చేనేత కార్మికులు నాయకులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. పి. వెంకటరమణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీసెట్టి వరాహ సత్యవతి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కన్వీనర్ రామ లక్ష్మణ రావు ఏపీ వీవర్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పి. రాజారావు, సంఘాల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల26 నుండి28, వరకు విశాఖలో జరుగుతున్న సిపిఐ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి అని అనకాపల్లి సహాయకార్యదర్శికోన లక్ష్మణ, పిలుపునిచ్చారు.

గురువారం మండలంలోని మూలపేట గ్రామంలో సంబంధించిన కరపత్రం విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోఉన్న ఆస్తులన్ని ప్రవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. మరోవైపు కార్మిక వర్గాన్ని నిర్వీర్యంచేసేలా కార్మిక చట్టాల్లో మార్పులుచేస్తూ 44చట్టాలను 4 లేబర్ కోడ్లు ను రూపొందించి కార్మికులు అన్యాయం చేస్తున్నారనిఅన్నారు ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాలు నాయకులు శ్రీను, ఉప్పిలి. నూకఅప్పారావు, శేషు, శివ, తదితరులుపాల్గొన్నారు.

# ఆరాచకాలు సృష్టించడమే వైసిపీ సిద్ధాంతమా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరాచకాలు, అసంఘిటిత కార్యక్రమాలకు అడ్డాగా వైసిపీ ప్రభుత్వం తయారయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో పర్యటించాడానికి వెళితే అడుగడుగునా వైసిపీ కార్యకర్తలు అడ్డుతగలడం, ఆరాచకాలు సృష్టించడం మంచి పద్ధతి కాదని గంటా నూకరాజు అన్నారు. నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనకు వెళితే వైసిపీ ప్రభుత్వానికి ఉలుకుపాటు ఎందుకని గంటా నూకరాజు ప్రశ్నించారు. కుప్పంలో పేదలకు మూడుపూటలా అన్నం పెట్టాలన్న సంకల్పంతో అన్న క్యాంటీన్ ను ప్రారంభించుటకు వెళితే పక్క నియోజకవర్గం నుండి అల్లరిమూకలను తరలించి తెలుగుదేశం పార్టీ జెండాలను, అన్న క్యాంటీన్ వద్ద ఉన్న కటౌట్ లను తొలగించడం ఎంతవరకు సమంజసమని అడిగారు. ప్రతిపక్ష నాయకులు ప్రజల్లో తిరగకూడదని నాడు నారా చంద్రబాబునాయుడు అనుకొని ఉంటే ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర సజావుగా చేసి ఉండేవారా..? అని నిలదీశారు. ప్రజాస్వామ్య విలువలకు గౌరవం ఇవ్వని వైసిపీ ప్రభుత్వానికి ఏమి తెలుస్తుంది రాజ్యాంగ విలువలు గురించి అని అన్నారు. మొన్న పలాస వెళ్ళేటప్పుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అడ్డుకున్నారని, ఇప్పుడు నారా చంద్రబాబునాయుడుని అడ్డుకుంటున్నారని అన్నారు. దీనిని బట్టి తెలుస్తుంది జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకాలకు పాల్పడుతుందని, తప్పులు చేస్తుందని అన్నారు. ఎక్కడ వారి ఆరాచకాలు బయటపడతాయోనని వైసిపీ ప్రభుత్వం బయపడుతుందని గంటా నూకరాజు అన్నారు. ప్రజల్లో తీవ్రమైన వ్యతిరకత వస్తుందడంటో డిప్రెషన్లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఉన్నారని అందుకే ఏమి చేయాలో తెలియక ప్రజల మైండ్ సెట్ ను మార్చడం కోసం ఇలాంటి ఆరాచకాలకు పాల్పపడుతున్నారని గంటా నూకరాజు అన్నారు.

## సుంకర రుద్రి రెండో వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో బట్టల పంపిణీ



**చీడికాడ, (విశాఖ సమాచారమ్):** మండలంలో అప్పల రాజపురం గ్రామంలో సుంకర రుద్రి రెండో వర్ధంతి సందర్భంగా .వారి కుటుంబ సభ్యులు అప్పల రాజపురం అనాధ ఆశ్రమంలో మధ్యాహ్న భోజనాలు అలాగే బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది .వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సుంకర రుద్రి మహోన్నతమైన వ్యక్తిని అన్నదాత కష్టాలను జగన్ దృష్టికి తీసుకెళ్లిపరిష్కార దిశగా కృషి చేసేవారిని వారి కుటుంబ సభ్యులు తెలిపారు ..భార్య సుంకర సావిత్రమ్మ ఎక్స్ ఎంపిటిసి చుక్కపల్లి .పేరపు తాతారావు .బాలుశెట్టి వెంకట సత్యనారాయణ అడపా.రమేష్ సుంకర శ్రీనివాస రావు .సుంకర పైడి చంద్రరావు (కుమార్తెలు) రామ లక్ష్మణులు. సుంకర గణేశ్వరరావు.అద్దెపల్లి రాము .సుంకర అవతారం .మజ్జి రమేష్ . మజ్జి కృష్ణ .ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యంగా జీవించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు ఆరోగ్యవంతంగా జీవనం సాగించాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. గురువారం ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు ఆరోగ్య జీవనానికి మార్గం చూపుతాయన్నారు. ప్రతీ విద్యార్థిని పోషకాహారం తీసుకుంటూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి విశ్వవిద్యాలయం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోవిడ్ సమయంలో సైతం ఉచితంగా విదేశీ విద్యార్థులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెడికవర్ ఆసుపత్రి వైద్యులు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, ఈసిజి, థైరాయిడ్, పిసిఓడి, స్త్రీల సమల్యపై పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందజేశారు.

కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, వార్డెన్ డాక్టర్ రాజమాణిక్యం, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, మెడికవర్ ఆసుపత్రి డిఎంఓ డాక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకురాలు భాను మృతికి సంతాపం వెలిబుచ్చిన బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్కూటర్ ప్రమాదంలో మృతి చెందిన తెలుగు మహిళా నాయకురాలు కిల్లాడిభాను పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు గురువారం నివాళులర్పించారు . కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. భానుకు కు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడుఉన్నారు. ఆమె పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. భాను తెలుగుదేశం పార్టీలో 1985 నుండి పార్టీలో క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మహిళలను సమీకరించి సభలు సమావేశాలు ఊరేగింపులు ధర్నాలు వంటి వాటిలో పాల్గొని పార్టీని బలోపేతం చేయడంలో విశేషమైన కృషి చేశారు. ఆమెకు పార్టీగా ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోయినా పార్టీ పట్ల విధేయురాలిగా ఉంటూ పార్టీకి పనిచేశారని భాను మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఇటువంటి నిబద్ధత కలిగిన కార్యకర్తలు కోల్పోవడం మిక్కిలి విచారకరము బాధాకరమని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి మల్ల గణేష్ ఎర్రం శెట్టి వెంకట్ వీర వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 20 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** నిరుద్యోగ యువత 20 మందికి జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని ఆ సంస్థ జిల్లా అధికారి డా. పి రోహిణి తెలిపారు. గురువారం అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ స్కిల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. 71 మంది నిరుద్యోగ యువత పాల్గొన్న ఈ జాబ్ డ్రైవ్ నందు వరుణ్ మోటార్స్ బజాజ్ డివిజన్ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహించగా 20 మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని రోహిణి వివరించారు. ఈ కార్యక్రమంలో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె భరత్ కుమార్ నాయక్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్లు జి సురేష్, పి నవీన్, ప్లేస్ మెంట్ ఎగ్జిక్యూటివ్ ఎం సతీష్ కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందాలా?



సిట్రస్ ఆధారిత వస్తువులపై మక్కువ ఉన్నవారికి, లెమన్ వొర్బానా మొక్క ఖచ్చితంగా హిట్ అవుతుంది. నిమ్మకాయ లెమన్ వొర్బానా చిన్న నిమ్మకాయలా కనిపిస్తుంది. దీని ఆకులు నిగనిగలాడే ఆకుపచ్చ రంగులో ఉంటాయి. మరియు దాని ఆకులు తీపి మరియు అదే సమయంలో నిమ్మ వాసన. కాబట్టి వాటిని పానీయాలు, సలాడ్లు, జెల్లీలు, ఉడకబెట్టిన పులుసులు, సూప్‌లు, చేపలు మరియు మాంసాలకు కలుపుతారు.

కొన్నిసార్లు, నిమ్మకాయకు బదులుగా నిమ్మకాయ సువాసన కలిగిన నిమ్మకాయ వెర్బెనా మొక్క యొక్క ఆకులను ఆహారంలో కలుపుతారు. ఈ ఆకులను ఆహారంలో సువాసన కోసమే కాకుండా వాటిలో ఉండే పోషకాల కోసం కూడా కలుపుతారు.

1. అలసిపోయిన కండరాలను నయం చేస్తుంది లెమన్ వొర్బానాలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి న్యూట్రోఫిల్స్ అనే తెల్ల రక్తకణాలను ఆక్సీకరణం వల్ల దెబ్బతినకుండా నిరోధిస్తాయి. ఇది మన రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మనం రోజూ వ్యాయామాలు చేసినప్పుడు, ఆ వ్యాయామాలు పూర్తి చేసిన తర్వాత మన కండరాలు నొప్పులుగా ఉంటాయి. మనం చాలా తేలికగా కదలలేము. ఈ సమస్యను పరిష్కరించడానికి లెమన్ వోర్బానా సహాయం చేస్తుంది. లెమన్ వోర్బానాలో సారం నుండి సేకరించిన యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్లపై ఒక అధ్యయనం నిర్వహించబడింది. ఆరోగ్యకరమైన పురుష వాలంటీర్లు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. లెమన్ వోర్బానా రసం తాగిన తర్వాత 3 వారాల పాటు 90 నిమిషాల పరుగు చేయాలని కోరారు. వారు పరిగెత్తినప్పుడు, వారి యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్ కార్యకలాపాలు, ఆక్సీకరణ ఒత్తిడి గుర్తులు, తాపజనక లేదా అలెర్జీ సైటోకిన్‌లు మరియు కండరాల నష్టం నిశితంగా పరిశీలించబడ్డాయి. ఈ అధ్యయనం ముగింపులో, లెమన్ వోర్బానా సారంలోని యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్లు ఎక్కువ దూరం పరుగెత్తడం వల్ల కండరాలకు కలిగే నష్టాన్ని తగ్గించి, కండరాల పుండ్లు ఏర్పడకుండా నివారిస్తాయని కనుగొనబడింది. మరియు లెమన్ వెర్బెనా సారం వ్యాయామం చేయడానికి మన శరీరం యొక్క సెల్యులార్ అనుసరణలను నిరోధించకుండా ఈ ప్రభావాన్ని చేసిందని కనుగొనబడింది. దీనితో, లెమన్ వోర్బానా సారం వ్యాయామానికి అనుగుణంగా ఉంటుంది మరియు శరీరానికి హాని కలిగించకుండా కండరాలను బలపరుస్తుంది, కండరాల నొప్పిని తగ్గిస్తుంది.

2. కీళ్ల నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది వయసు పెరిగేకొద్దీ కీళ్లపై అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. నిమ్మకాయ వెర్బెనా కీళ్లను బలంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే నిమ్మకాయ జ్యూస్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ (ఫిష్ ఆయిల్)ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల మన కీళ్లను ఆరోగ్యంగా ఉంచవచ్చని ఒక అధ్యయనంలో తేలింది. ఈ అధ్యయనంలో, కీళ్ల నొప్పులు మరియు అసౌకర్యంతో బాధపడుతున్న 45 మంది రోగులు పాల్గొన్నారు. వారిలో కొందరు 9 వారాల పాటు లెమన్ వోర్బానా రసాన్ని సప్లిమెంట్‌గా తీసుకున్నారు. ఇతరులు దీనిని ప్లేసిబోగా తీసుకున్నారు. ఈ అధ్యయనం ముగింపులో, లెమన్ వోర్బానా సారాన్ని డైటరీ సప్లిమెంట్‌గా తీసుకున్న వారికి కీళ్ల నొప్పులు గణనీయంగా తగ్గాయని మరియు వారి శరీర బరువు పెరుగుతుందని కనుగొనబడింది, అయితే లెమన్ వోర్బానా ప్లేసిబోగా తీసుకున్న వారు అలా చేయలేదు. మరియు ఈ అధ్యయనం ప్రారంభించిన 3 నుండి 4 వారాలలో ఈ సానుకూల ప్రభావం సంభవించిందని కనుగొంది. అయితే, లెమన్ వోర్బానాను మన ప్రధాన భోజనానికి ప్రత్యామ్నాయంగా తీసుకుంటే మరియు పూర్తి ప్రయోజనాలను పొందవచ్చో తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు జరగాలి.

3. స్టాఫ్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది చర్మంపై దద్దుర్లు, వికారం, వాంతులు, అతిసారం, నిర్జలీకరణం, తక్కువ రక్తపోటు మరియు కొన్ని తీవ్రమైన అనారోగ్యాలు స్టాఫ్ ఇన్ఫెక్షన్ వల్ల సంభవించవచ్చు. యాంటీబయాటిక్ నిరోధకతను ఎదుర్కోవడం కొంచెం కష్టం. అయితే, వాటిని సహజంగా నయం చేయడం చాలా ముఖ్యం. లెమన్ వోర్బెనానుండి సేకరించిన ఇథనాల్ వివిధ రకాల క్లినికల్ లాబొరేటరీ అధ్యయనాలలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిరోధిస్తుంది. స్టాఫ్‌తో చర్మవ్యాధులు ఉన్న జంతువులలో ఇటీవలి అధ్యయనం నిర్వహించబడింది. అధ్యయనానికి గురైన జంతువులను 4 గ్రూపులుగా విభజించారు. వారికి 7 రోజుల పాటు ఎటువంటి చికిత్స అందించబడలేదు, లెమన్ వెర్బెనా సారం నుండి తీసిన ఇథనాల్‌తో తయారు చేసిన లేపనం వారి చర్మానికి పూయబడింది లేదా నిమ్మకాయ వెర్బెనా సారంతో ఇంజెక్ట్ చేయబడింది. ఆ తరువాత, జంతువులలో చర్మవ్యాధి యొక్క వైద్యం రేటు మరియు చర్మ వ్యాధిలో చీము అధ్యయనం చేయబడ్డాయి. అధ్యయనం ముగింపులో, లెమన్ వెర్బెనా నుండి సేకరించిన లేపనం విజయవంతంగా పని చేసి, దాని ప్రారంభ దశలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిలిపివేసినట్లు కనుగొనబడింది. ఆ తరువాత, జంతువులలో చర్మవ్యాధి యొక్క వైద్యం రేటు మరియు చర్మ వ్యాధిలో చీము అధ్యయనం చేయబడ్డాయి. అధ్యయనం ముగింపులో, నిమ్మకాయ వెర్బెనా నుండి సేకరించిన లేపనం విజయవంతంగా పని చేసి, దాని ప్రారంభ దశలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిలిపివేసినట్లు కనుగొనబడింది.

4. మల్టిపుల్ స్క్లెరోసిస్ నివారిస్తుంది మల్టిపుల్ స్క్లెరోసిస్ దృష్టి నష్టం, నొప్పి, అలసట, బలహీనమైన సమన్వయం మరియు ఇతర లక్షణాలను కలిగిస్తుంది. అయితే, వారి ప్రభావం వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. గట్టి చర్మ వ్యాధుల విషయంలో, శరీరంలో వాపు లేదా అలెర్జీలు సంభవిస్తాయి. కానీ లెమన్ వోబెనా ఈ సమస్యను పరిష్కరిస్తుంది. 2014లో వెన్నుపాము పక్షవాతంతో బాధపడుతున్న 30 మందిపై ఒక అధ్యయనం జరిగింది. వారికి సప్లిమెంట్‌గా యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే లెమన్ వోర్బానా జ్యూస్ ఇవ్వబడింది. ఈ అధ్యయనం ముగింపులో, సెకండరీ వెన్నెముక వ్యాధులతో బాధపడుతున్న చాలా మంది రోగులు నిమ్మకాయ సారాన్ని సప్లిమెంట్‌గా తీసుకున్నారని వారి సి యాంటీబాడీ ప్రోటీన్ స్థాయిలలో తగ్గుదల ఉందని కనుగొనబడింది. కాలేయం మరియు వాపులో ఉత్పత్తి చేయబడిన సి-రియాక్టివ్ ప్రోటీన్ కోసం రక్త పరీక్షల ఆధారంగా, వెన్నుపాము వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులలో వాపు మరియు అలెర్జీలను తగ్గించడానికి పరిశోధకులు నిమ్మకాయ వెర్బెనాను చూపించారు.

5. ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది 2016 సర్వే ప్రకారం 18 ఏళ్లు పైబడిన దాదాపు 1.9 మిలియన్ల మంది అధిక బరువుతో ఉన్నారు. అధిక బరువు మధుమేహం, గుండె జబ్బులు మరియు క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కాబట్టి శరీర బరువును సమతుల్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. నిమ్మకాయ వెర్బెనా ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తదుపరి అధ్యయనం సూచిస్తుంది. జంతువులతో ఒక అధ్యయనం నిర్వహించబడింది. స్థూలకాయంతో సంబంధం ఉన్న జీవక్రియ సమస్యలను మెరుగుపరిచేందుకు నిమ్మకాయ వెర్బెనాలో ఉండే యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్ల సామర్థ్యం ప్రత్యేకంగా ఫాస్ఫోలిపిడ్‌లకు సంబంధించి పరిశీలించబడింది. చివరగా, లెమన్ వెర్బెనా నుండి తీసిన సారం శరీరంలో ట్రైగ్లిజరైడ్ ఏర్పడకుండా నిరోధిస్తుందని, మంటను తగ్గించిందని మరియు ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా పోరాడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. మొత్తంమీద నిమ్మకాయ వొబ్బేనా వోబుస్కోసైడ్ కంటే మెరుగ్గా పనిచేస్తుందని కనుగొన్నారు.

చివరగా 2017లో 54 మంది అధిక బరువు గల మహిళలతో ఒక క్లినికల్ అధ్యయనం నిర్వహించబడింది. వివిధ రకాల మందార (మందార సబ్దరిఫా) మరియు నిమ్మకాయ వోబ్బెనా (అలోసియా ట్రిఫిల్లా) వారికి సప్లిమెంట్‌లుగా ఇవ్వబడ్డాయి మరియు వాటి ప్రభావాలను పర్యవేక్షించారు. చివరగా, ఒక నెల తర్వాత, ప్రతిరోజూ 500 గ్రాముల నిమ్మకాయ మరియు మందారను సప్లిమెంట్‌గా ఇచ్చిన మహిళలకు కడుపు నిండుగా మరియు అదే సమయంలో ఆకలి తక్కువగా ఉన్నట్లు కనుగొనబడింది. కానీ వీటిని ప్లేసిబోగా తీసుకున్న వారు ఈ ప్రభావాలను అనుభవించలేదని కూడా కనుగొనబడింది. కాలక్రమేణా ఈ వ్యత్యాసం పెరిగినట్లు కూడా కనుగొనబడింది.

# పుట్టగొడుగులు తింటే.. క్యాన్సర్ రాదా..?



పుట్టగొడుగులు.. వీటినే మష్రూమ్స్ అని కూడా అంటాం. ఇవి వెజిటేరియన్స్‌కు.. నాన్‌వెజ్ అనే చెప్పుకోవచ్చు. శాఖాహారులకు ప్రొటిన్ అందించే సూపర్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. ఎన్నో ఎళ్లుగా పుట్టుగొడుగులను ఆహారంగానూ, ఔషదాల్లోనూ ఉపయోగిస్తున్నారు. పుట్టగొడుగు మన డైట్‌లో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మష్రూమ్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్-బి1, బి2, బి9, బి12, విటమిన్-సి, విటమిన్-డి2 ఉంటాయి. పుట్ట గొడుగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడతాయి. ఇవి క్యాన్సర్ రాకుండా, శరీల అవయవాల్లో ఇన్ఫమేషన్ తగ్గించేందుకు తోడ్పడతాయి.

ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా మన డైట్‌లో పుట్టగొడుగలను చేర్చుకోవాలని సిఫార్సు చేశారు. పుట్టగొడుగులు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను.. ఇన్‌స్టా పోస్ట్‌లో షేర్ చేశారు. మష్రూమ్స్‌లో ఫ్యాట్ ఉండదు, సోడియం తక్కువగా ఉంటుంది, కేలరీలు తక్కువగా ఉంటాయి, కొలెస్ట్రాల్ ఉండవు, అలాగే ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి అని లవ్‌నీత్ బాత్రా అన్నారు. వర్షాకాలంలో మష్రూమ్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ దరిచేరవని అన్నారు.

**గుండెకు మంచిది..** మష్రూమ్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మంచిదని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. వీటిలో సోడియం తక్కువగా, పొటాషియం మెండుగా ఉంటుంది. పుట్టగొడుగులు తింటే.. శరీరంలో సోడియం స్థాయులు కంట్రోల్‌లో ఉంటాయి. హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారు పుట్టగొడుగులు తినాలని లవ్‌నీత్ బాత్రా సూచించారు.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది..** పుట్టగొడుగులలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడుతుంది. పుట్టగొడుగులలో ఉండే.. ఒలిగోశాకరైడ్‌లు పేగులో ప్రీబయోటిక్‌గా పనిచేస్తాయి. ఇవి గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. పుట్టగొడుగులు తింటే.. పేగు వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్‌తో పోరాడుతుంది..** పుట్టగొడుగులలో ఉండే లినోలిక్ యాసిడ్ యాంటీ కార్సినోజెనిక్ కాంపౌండ్‌గా పనిచేస్తుంది. శరీరంలో అధిక ఈస్ట్రోజెన్ స్థాయిల వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను అణిచివేసేందుకు. ఇది రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది.

**డిప్రెషన్ తగ్గుతుంది..** పుట్టగొడుగులు శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని స్టేట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అధ్యయనంలో వెల్లడైంది. సుమారు 11 ఏళ్ల పాటు 24 వేల మంది ఆహార అలవాట్లను పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. పుట్ట గొడుగులు తినేవారికి డిప్రెషన్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటున్నట్టు తేల్చారు. పుట్ట గొడుగుల్లోని ఎర్గోథియోనీన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకుంటుంది. పుట్టగొడుగుల్లో ఆందోళనను తగ్గించే పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది.

**అందాన్ని పెంచుతుంది..** పుట్టగొడుగులను సౌందర్య ఉత్పత్తులలోనూ వాడతారు. మష్రూమ్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. చర్మం ముడతల నివారణగానూ, కణాలను పునరుజ్జీవింప చేయడంలోనూ సహాయపడుతుంది. పుట్ట గొడుగుల్లో ఉండే పోషకాలు, ఔషధ గుణాలు ముఖకాంతిని పెంచుతాయి. అందుకే యాంటీ ఏజింగ్ క్రీములు, లోషన్లు, సీరమ్స్ తయారీలో పుట్ట గొడుగుల నూనెలను ఉపయోగిస్తుంటారు. పుట్టగొడుగులను ఆహారంలో భాగం చేసుకుంటే చర్మం పొడిబారడం సమస్య తగ్గుతుంది.

## భుజం నొప్పి వస్తే ఈ విషయంలో అస్సలు నిర్లక్ష్యం వద్దు



ఎలాంటి నొప్పి అయినా అంటే కండరాలు, ఎముకల దగ్గరైనా ఉన్నప్పుడు దాన్ని వీలైనంత వరకూ కంట్రోల్‌లో ఉంచుకోవాలి. ఎప్పుడూ కూడా ఆ నొప్పిని పెంచుకోకూడదు. ఎందుకంటే నొప్పి మొదలైన తర్వాత మనం భరించగలం. కానీ, కొన్ని స్టేజెస్ దాటిన తరువాత దాన్ని మనం భరించలేం. అందువల్ల ఎప్పుడూ కూడా స్టార్టింగ్ స్టేజ్‌లోనే జాగ్రత్త పడాలి. అంతేకాక, ఎప్పుడైతే ఒకసారి ఎలాంటి నొప్పి అయినా ప్రోగ్రెస్‌గా ఉందంటే పెరిఫెరల్ రీజియన్స్‌ను ఎఫెక్ట్ చేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

**భుజం నొప్పికి కారణం..** ఎప్పుడైతే మీకు భుజం నొప్పి వచ్చిందో దానికి కారణం మీ అలసట అని గుర్తించాలి. కానీ, ఎప్పుడైతే మీరు డాక్టర్‌ను సంప్రదించి చెకప్ చేయించుకుంటారో అప్పుడే మీకు సరైన కారణం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా కనుక భుజం నొప్పితో బాధపడుతుంటే మరింత జాగ్రత్తగా ఉండాలని గుర్తుంచుకోండి. ఒకవేళ మీరు భుజం నొప్పితో కొద్ది రోజుల పాటు బాధపడుతూ ఉండి మెడ, భుజాల వద్ద ఏదో తెలియని సెన్సేషన్, బాగా స్టిఫ్‌గా ఉండడం వంటి లక్షణాలను ఎదుర్కొంటే మీరు సరైన విధంగా నిద్రపోలేదని అర్థం. అంటే పక్కకు తిరిగి నిద్రపోయే సమయంలో భుజాల పై ఒత్తిడి పడి సరైన పొజిషన్‌లో లేనప్పుడు ఇలాంటి నొప్పి వస్తుంది. కాబట్టి నిద్రపోయే సమయంలో జాగ్రత్త వహించాలి. ఒకవేళ కనుక కొద్ది రోజుల వరకు ఈ సమస్య తగ్గకపోతే అది సీరియస్‌గానే మీరు భావించాలి.

ఒకవేళ మీ భుజాలను, మెడ భాగాలను సరైన విధంగా కదిలించకపోతే దానికి చాలా కారణాలు ఉన్నాయి. అవే వాపు, ఫ్రాక్చర్, ఆర్థ్రైటిస్, భుజం భాగంలో ఉండే నరాలకు ఇబ్బంది కలగడం వలన పూర్తిగా కదిలించలేక పోతారు. ఫ్రోజెన్ షోల్డర్, సహజంగా ఈ సమస్య సరైన లైఫ్ స్టైల్ లేకపోవడం వల్ల వస్తుంది.

ఫ్రోజెన్ షోల్డర్ అంటే పూర్తిగా చేతిని కదల్చ లేకపోవడం, భుజాలను మూవ్ చేసే సమయంలో నొప్పి. ఇదే పరిస్థితి కొనసాగితే భుజాలు బలహీనంగా మారతాయి. పైగా ఎప్పుడైతే భుజాల నొప్పి వచ్చి, బలహీనంగా మారతాయో అప్పుడు రోటరీ కఫ్ లిగమెంట్, torn ligament, ఎముకలు జాయింట్ టిష్యూకి తగలడం, వంటి మొదలైన సమస్యలు తలెత్తుతాయి. ఇటువంటి సమస్యలతో మీరు బాధ పడుతుంటే కనుక బరువైన వస్తువులను కూడా మీరు మోయలేరు.

**ఎందుకు నిర్లక్ష్యం చేయొద్దు.. ?** వీలైనంత త్వరగా మీ భుజాల నొప్పిని తగ్గించుకుంటే మేలని నిపుణులు చెబుతున్నారు. భుజాల నొప్పి సమస్యతో బాధపడుతూ సరైన ట్రీట్మెంట్ చేయించుకోకపోతే ప్రమాదం మరింత ఎక్కువ అవుతుంది. మన శరీర భాగాలలో మూమెంట్స్ చేయడానికి ఉపయోగించే భాగాల పని తీరు బాగుంటేనే ఎలాంటి సపోర్ట్ లేకుండా మనం జీవించగలం. కాబట్టి భుజం నొప్పి వంటి సమస్యలను వీలైనంతగా త్వరగా తగ్గించుకోవడానికి ప్రయత్నించండి. కొన్ని రకాల కండరాలు, జాయింట్స్, లిగమెంట్స్, టెన్డన్స్ మన భుజాలను కదపడానికి సహాయ పడతాయి. భుజాల వల్లనే మనం రాయడం, టైపింగ్ చేయడం, వస్తువులను పట్టుకోవడం, లాగడం వంటి మొదలైన పనులు చేస్తాము. అలాంటప్పుడు మీ భుజాలను వీలైనంత వరకు ఫ్లెక్సిబుల్‌గా ఉంచుకోవాలి.

**నొప్పి ఎందుకు వస్తుంది...?** బాగా అలసిపోవడం వల్ల భుజాల నొప్పి వస్తుంది. కానీ కొంత శాతం మందిలో ఎన్నో రకాల సమస్యలు వల్ల కూడా భుజం నొప్పి వస్తుంది అవి ఏంటంటే టెండోనిటిస్, ఇన్ఫమేషన్, భుజాల స్టెబిలిటీ లేకపోవడం, షోల్డర్ డిస్ లొకేషన్ కావడం, కాలర్ బోన్, ఆర్మ్ బోన్ ఫ్రాక్చర్ అవ్వడం, ఫ్రోజన్ షోల్డర్, టోర్న్ టెన్‌డోన్స్, ఆర్థ్రైటిస్. ఫ్రోజన్ షోల్డర్‌కు గల కారణం ఏంటంటే డయాబెటిస్. ఎవరైతే డయాబెటిస్ సమస్యతో దీర్ఘకాలికంగా బాధ పడతారో వారికి ఫ్రోజెన్ షోల్డర్ సమస్య వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

భుజాల నొప్పి అనేది మెడకు సంబంధించిన, జాయింట్‌లకు సంబంధించిన సమస్యల ద్వారా కూడా వస్తుంది. అవే గ్లెనోహ్యూమరల్ జాయింట్, అక్రోమైక్లవిక్యులర్ జాయింట్, రొటేట్ కఫ్, భుజాల వద్ద ఉన్న ఇతర సాఫ్ట్ టిష్యూస్ కారణంగా కూడా భుజాల నొప్పితో బాధపడాల్సి ఉంటుంది. అయితే సహజంగా ఎక్కువ శాతం మందిలో భుజాల నొప్పి అనేదిరొటేట్ కఫ్ వల్ల వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మిగిలిన శాతం వారిలో అయితే మజిల్ ఇన్ బ్యాలెన్స్, ఆర్థ్రైటిస్, ల్యాబరల్ టియర్స్ వల్ల వస్తుంది.

# కళ్ళు ఇలా ఉంటే ఐరన్ లోపం ఉన్నట్లే




ఎప్పుడైతే శరీరంలో పోషక విలువలకు సంబంధించిన లోపం కలుగుతుందో అప్పుడు మన శరీరంలో జరిగేటువంటి ప్రక్రియలు సరిగ్గా జరగవు. దాంతో ఆ డెఫిషియన్సీకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. ముఖ్యంగా ఐరన్ డెఫిషియన్సీ ఎక్కువ మంది ఎదుర్కొంటున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది.

మన శరీరంలో రెడ్ బ్లడ్ సెల్స్ ఎంతో అవసరం. వీటి వల్ల ఆక్సిజన్ లంగ్స్ ద్వారా అందడమే కాకుండా కార్బన్ డయాక్సైడ్ వదలడానికి కూడా సహాయం చేస్తాయి. ఎప్పుడైతే ఐరన్ లెవెల్స్ అనేవి శరీరంలో సరైన విధంగా ఉంటాయో దాని ప్రకారం రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తి బాగుంటుంది. ఒకవేళ శరీరంలో ఐరన్ డెఫిషియన్సీ ఉన్నా లేక సరిపడా ఐరన్ లేకపోయినా ఎన్నో లక్షణాలు కనబడతాయి.

ముఖ్యంగా నీరసం, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది కలగడం వంటివి ఉంటాయి. అంతేకాకుండా ఐరన్ డెఫిషియన్సీ వల్ల చాలా ప్రమాదకరమైన కండిషన్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది అదే ఎనీమియా. ఎప్పుడైతే ఐరన్ డెఫిషియన్సీ సమస్యను ఎదుర్కొంటారు ఆ సమస్యను అనీమియా అంటారు.

**ఐరన్ డెఫిషియన్సీ వల్ల కంటి పై ఎఫెక్ట్..** ఎప్పుడైతే శరీరంలో ఐరన్ డెఫిషియన్సీ ఏర్పడుతుందో అప్పుడు రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తి తగ్గిపోతుంది. దాంతో శరీరంలో జరిగేటువంటి ఎన్నో ప్రక్రియలపై ప్రభావం చూపుతుంది. అంతే కాకుండా కంటి ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. అందువల్లే డాక్టర్స్ ఐరన్ డెఫిషియన్సీ వల్ల కంటి పై చాలా ప్రభావం ఉంటుందని, తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే కంటి చూపు మెరుగైన విధంగా ఉంటుందని చెబుతారు.

ఎప్పుడైతే శరీరంలో ఐరన్ డెఫిషియెన్సీ ఏర్పడుతుందో అప్పుడు కంటి భాగంలో ఉండేటువంటి టిష్యూలకు సరిపడ ఆక్సిజన్ అందదు. దాంతో కళ్ళ రంగు మారిపోతుంది. ఈ లక్షణాన్ని మీరు ఎదుర్కొంటే మరింత జాగ్రత్త పడాలి.

ఐరన్ డెఫిషియన్సీ వల్ల కంటి రంగు మారటంతో పాటు కంటి రెప్పలపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడైతే మీరు నీరసంగా, బలహీనంగా ఉన్నప్పుడు డాక్టర్‌ను సంప్రదిస్తారో అప్పుడు బేసిక్ ఎగ్జామినేషన్‌లో కంటిని కూడా చెక్ చేస్తూ ఉంటారు. అదేంటంటే కంటి కింది భాగంలో ఉండే కను రెప్పను చెక్ చేసి మీ ఆరోగ్యాన్ని గమనిస్తారు. అలా టెస్ట్ చేయడానికి గల కారణం ఐరన్ డెఫిషియన్సీ ఉందని, అది కంటి కింది భాగంలోనే కనబడుతుంది.

అందుకే కంటి రంగుని చూసి దాని ప్రకారం ఐరన్ డెఫిషియన్సీను గమనిస్తారు. అలా టెస్ట్ ఎందుకు చేస్తారంటే రెడ్ బ్లడ్ సెల్స్‌లో ఉండేటువంటి హెమోగ్లోబిన్ రక్తం రంగును నిర్ణయిస్తుంది. అందుకే ఎప్పుడైతే ఐరన్ డెఫిషియన్సీ ఏర్పడుతుందో అప్పుడు రక్తం ఎర్రగా ఉండదు. సహజంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు కళ్ళు లైట్ పింక్ కలర్‌లో ఉంటాయి. కానీ ఐరన్ డెఫిషియన్సీ ఏర్పడినప్పుడు కంటి రంగు తెలుపుగా మారుతుంది.

**ఐరన్ డెఫిషియన్సీ లక్షణాలు :** ఇక మనం ఐరన్ డెఫిషియన్సీ లక్షణాలు చూసేస్తే.. నేషనల్ హెల్త్ లంగ్ మరియు బ్లడ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం ఐరన్ డెఫిషియన్సీ మైల్డ్ లేక మోడరేట్‌గా ఉన్నప్పుడు ఎలాంటి లక్షణాలు కనబడవు. ఒకవేళ ఈ కండిషన్ సీరియస్‌గా ఉంటే కొన్ని రకాల లక్షణాలు కనపడతాయి అవి ఏంటంటే ఎక్కువగా అలసిపోవడం, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడటం, ఛాతి నొప్పి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అయితే మరికొంతమందికి అర చేతులు, పాదాలు చల్లగా అవ్వడం, గోర్లు సరిగ్గా ఎదగకపోవడం, నాలుక ఇన్ఫమేషన్‌కు గురవ్వడం వంటి లక్షణాలను కూడా ఉంటాయి.

**ఐరన్ డెఫిషియెన్సీ ఉందని ఎలా తెలుసుకోవాలి.. ?** ఒకవేళ మీరు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేదా సూచించినట్లుగా ఫుల్ బ్లడ్ కౌంట్ టెస్ట్ చేయించుకుంటే మీ రెడ్ బ్లడ్ సెల్స్ సైజ్, కలర్ వంటి వాటిని పూర్తిగా తెలుసుకోవచ్చు. అంతే ఈ విధంగా రక్తం వాల్యూమ్, పర్సంటేజ్ తెలుసుకోవడం వల్ల దానిలో ఉండేటువంటి హెమోగ్లోబిన్, ferritin లెవెల్స్ తెలుస్తాయి. ఈ లెవెల్స్‌లో ఉండే ప్రొటీన్‌లో ఐరన్ స్టోర్ అవుతుంది. ఈ విధంగా మనం శరీరంలో ఉండేటువంటి ఐరన్ శాతం గురించి తెలుసుకోవచ్చు.

**ఐరన్ లెవెల్స్‌ను ఎలా పెంచుకోవాలి.. ?** ఎప్పుడైతే ఐరన్ డెఫిషియన్సీను ఎదుర్కొంటారో అప్పుడు ఐరన్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి. ఎన్నో రకాల ఆహార పదార్థాలు మన శరీరంలో ఐరన్‌ను పెంచడానికి సహాయపడతాయి. మయో క్లీనిక్ ప్రకారం రెడ్ మీట్, సీఫుడ్, డ్రై ఫ్రూట్స్, బీన్స్, పాలకూర వంటి ఆకుకూరలు, బ్రెడ్, పాస్తా వంటి ఐరన్ fortified cerealsను కూడా తీసుకోవచ్చు. ఈ రకమైన ఆహార పదార్థాలలో పుష్కలంగా ఐరన్ ఉంటుంది. కాబట్టి ఖచ్చితంగా ఇటువంటి ఆహార పదార్థాలను మీరు డైట్‌లో భాగంగా తప్పక తీసుకోండి.

అంతే కాకుండా ఐరన్ శాతం పెరగాలంటే మీ రోజువారి ఆహారంలో భాగంగా ఐరన్‌తో పాటు విటమిన్ సి కూడా తీసుకోవాలి. ఎందుకంటే విటమిన్ సి తీసుకోవడం వల్ల ఆహారం నుండి ఐరన్‌ను ఈజీగా అబ్సార్బ్ చేసుకుంటుంది. విటమిన్ సి, ఆస్కార్బిక్ యాసిడ్‌ను కూడా తీసుకోవచ్చు.

**సప్లిమెంట్స్ తీసుకోవాల్సిన అవసరం ఉందా...?** నిజానికి ఎలాంటి డెఫిషియన్సీతో అయినా బాధ పడుతుంటే మీ పరిస్థితి బట్టి సప్లిమెంట్స్ తీసుకోవాలి. అంటే ఒకవేళ మీకు అవసరం అయితేనే తీసుకోవాలి. అది కూడా డాక్టర్ ఇచ్చిన సూచనల మేరకు పాటించాలి. ఎప్పుడూ కూడా సప్లిమెంట్స్ స్వయంగా తీసుకోకూడదు. ఎప్పుడైతే ఐరన్ లెవెల్స్ బాగా తక్కువగా ఉంటాయో అప్పుడు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు సప్లిమెంట్స్ తప్పకుండా తీసుకోవాలి. దాంతో పాటు మీరు ఎదుర్కొన్న డెఫిషియన్సీకు సంబంధించిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉండాలి.

# పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ పథకాల మంజూరుకు అర్హతే ప్రమాణంగా తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. అర్హత ఉంటే పథకాలు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను పాచిపెంట మండలం వేటగాని వలస గ్రామంలో ఉప ముఖ్యమంత్రి నిర్వహించారు. ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సాంప్రదాయ నృత్యంలో తనూ భాగస్వామ్యమై గ్రామస్తులను ఉత్సాహపరిచారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి గడప గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం నుండి లబ్ధి కలిగిందని వివరిస్తూ కర పత్రాలను ప్రజలకు ఉప ముఖ్యమంత్రి అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. పేదల అభున్నతికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనీ, పేదల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు ఆదుకుంటుందని, పేదలందరికీ ఇల్లు అందించాలనే సంకల్పంతో రాష్ట్రంలో లక్షల ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ గృహాలను నిర్మించుకోవాలని, సొంత ఇంటికి యజమాని కావాలని ఆయన కోరారు. ప్రతి ఇల్లు లక్షల విలువ చేస్తుందని పేర్కొంటూ జగన్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ఉందని అన్నారు. మహిళలకు చేయూత, సున్నా వడ్డీ తదితర కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, పిల్లలకు బాల అమృతం వంటి కార్యక్రమాలను అందిస్తూ పౌష్టికాహారానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. గర్భంలో ఉన్నప్పటి నుండే ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో అనేక కార్యక్రమాలను అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పేదలు



విద్యకు దూరం కాకూడదు అని అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కార్యక్రమాలను ప్రవేశ పెట్టి ఎంత మంది పిల్లలు ఉన్న వారందరికీ ఈ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివే వారికి విద్యా దీవెన క్రింద పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు వసతి కొరకు ఏడాదికి 20 వేల రూపాయల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా జగన్ పరిపాలనను కొనసాగిస్తున్నారని చెప్పారు. రైతు భరోసా మొత్తాలను విడుదల చేసిన సంగతిని గుర్తు చేశారు. పేదలకు మేలు చేయుటకు జగన్ మోహన్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రక్త దానం చేయండి... ప్రాణాలను కాపాడండి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త హీనతతో బాధపడుతున్న అబ్బాయికి రక్తం కావాలని వారి కుటుంబ సభ్యులు తెలియజేయగా ఈ విషయమును పార్వతీపురం మెయిన్ రోడ్డు లో గల హరి ఓం ఫ్యామిలీ రెడీమేడ్ యజమాని మాదా విద్యాసాగర్ కు తెలియజేయగా వెంటనే స్పందించి పార్వతీపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న బ్లడ్ బ్యాంకులో 26వ సారి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్న హరి ఓం ఫ్యామిలీ రెడీమేడ్ యజమాని మాదా విద్యాసాగర్ కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. మంచిపల్లి శ్రీరాములు మరియు పేషంట్ బంధువులు అభినందనలు తెలియజేశారు.

## లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా రూ.24 వేలు చొప్పున జమ వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం క్రింద ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం గురు వారం జరిగింది. కృష్ణా జిల్లాలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా రూ.24 వేలు చొప్పున జమ అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించగా పార్వతీపురంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ హాజరయ్యారు. జిల్లాలో 180 మంది చేనేతకార్మికులకు ఆర్థిక సహాయం అందుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. నమూనా చెక్కులను లబ్దదారులకు పంపిణీ చేసారు. నేతన్నలు ఆర్థిక సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని చేనేత రంగంను ముందుకు నడిపించాలని కోరారు. చేనేత ఒక చక్కని కళ అని దానిని తరతరాలుగా ఆచరించడం దానికి ప్రభుత్వం ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందించడం శుభపరిణామం ఆయన చెప్పారు. పాలకొండ నియోజక వర్గంలో 37 మంది లబ్ధి పొందుతున్నారని ఆయన చెప్పారు. పాలకొండ గ్రామీణ మండలంలో 9 మంది, పట్టణంలో 23 మంది, భామిని మండలంలో 5 గురు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. సాలూరు నియోజక వర్గంలో 17 మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. సాలూరు గ్రామీణ మండలంలో 11 మంది, పట్టణంలో ముగ్గురు, పాచిపెంట మండలంలో ముగ్గురు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.కురుపాం నియోజక వర్గంలో 51 మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. జియ్యమ్మవలస మండలంలో ఇద్దరు, గరుగుబిల్లి మండలంలో 49 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పార్వతీపురం నియోజక వర్గంలో 75 మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. బలిజిపేట మండలంలో 72 మంది, పార్వతీపురం మండలంలో ఒకరు, సీతానగరం మండలంలో ఇద్దరు లబ్ధి పొందుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి లీలా కుమార్, జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేతకారులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ భవనం ప్రారంభోత్సవం

**పార్వతీపురం/వీరఘట్టం, (విశాఖ సమాచారమ్):** వీరఘట్టం మండలం తెట్టంగి గ్రామంలో 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనం ను శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి ప్రారంభించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ అవినీతి కి అవకాశం లేకుండా నేరుగా ప్రజలకు అందేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన సచివాలయం, వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ లు రాష్ట్రానికి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.

శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు గ్రామాల అభివృద్ధికి సోపానాలు అని తెలిపారు. సచివాలయం ఏర్పాటు ద్వారా గ్రామం లోనే ప్రజలకు కావలసిన అన్నిసేవలు అందిస్తున్నారని, రైతులకు కూడా గ్రామం లోనే రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి విత్తనం నుండి పంట కొనుగోలు వరకు సమస్త సేవలు అందజేస్తున్నారని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ప్రతి మాటను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు.


# వృద్ధ కళాకారుల పింఛన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని రంగస్థల వృద్ధ కళాకారులకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగా పింఛన్లు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీచేసారు. ఏదైనా కళారంగం వృత్తిగా కలిగి ఉండాలని, 58 ఏళ్ల వయసు నిండిన వారు, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి మరే ఇతర పెన్షన్ పొందని కళాకారులు వృద్ధకళాకారుల పింఛను కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నిర్ణీత పోఫార్మాలో పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 9వ తేదీలోగా స్వయంగా లేదా పోస్ట్ ద్వారా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిఐపిఆర్ఓ), సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం, కలెక్టరేట్ కాంప్లెక్సు, మొదటి అంతస్తు, రూం. నెం. 8, పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం చిరునామాతో అందజేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు రెండు పాస్ ఫోర్టు సైజు ఫోటోలు, కళాకారునిగా గుర్తింపు పత్రం, కళాకారునిగా తన అనుభవమును తెలియజేయు పత్రాలు, ఫోటోలు, ఆహ్వాన పత్రికల పచురణలను, పత్రికా వార్తలు, సంబంధిత కళా సంస్థ ద్వారా గుర్తింపు ధృవపత్రము, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ లేదా బియ్యం కార్డు జెరాక్స్ కాపీలను తప్పనిసరిగా జతచేయాలని తెలిపారు. వృద్ధ కళాకారుల పింఛనుకు సంబంధించిన దరఖాస్తును vizianagaram.ap.gov.in వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని పొందవచ్చును. ఎంపిక అర్హతను నిర్దేశించుటకు సంబంధించి జిల్లా ఎంపిక కమిటీ అన్ని హక్కులు కలిగిఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# పంచమవేదం నాట్యకళ

## కుచిపూడి నృత్య కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెయ్యాలి



కుచిపూడిలోని తెలుగు విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న "శ్రీ సిద్ధేంద్ర కూచిపూడి నృత్య కళాపీఠం "సుందరమైన భవనం



చలాది పూర్ణచంద్రరావు, సెల్: 9491545699

తెలుగు వారి వారసత్వ సంపద అపురూపమైన మరే నాట్యకళ లో లేని నృత్య రీతులు కలిగిన కూచిపూడి నాట్య కళ . తొలుత ఈ కళ కూచిపూడి భాగవతుల మేళం,యాక్షగానంగానే శతాబ్దాలపాటు స్థానిక కళ గానే మిగిలిపోయింది. అయితే రాను రాను ఎందరో కూచిపూడి భాగవతులు ఈ నృత్యంలో ప్రావీణ్యత చెంది కళాజాతాలు, కేళికల రూపంలో వివిధ సందర్భాల్లో ప్రదర్శనలివ్వటం తో పాటు, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన చలన చిత్రం దేవదాస్ దర్శకులు కీ.శే.వేదాంతం రాఘవయ్య, పసుమర్తి కృష్ణమూర్తి, వెంపటి పెదసత్యం,చిన సత్యం తదితరులు నృత్య దర్శకులుగా పనిచేసిన సినిమాల్లో కూచిపూడి నృత్యాన్ని ప్రవేశపెట్టటంతో కొంత వరకు ప్రజల్లోకి వెళ్ళింది ఈ కళ. మరోవంక భామ కలాపంలో సత్యభామ పాత్రలో తన హావ భావాలు ప్రదర్శనలు ఇస్తూ అసలు సత్యభామనే మరపించే విధంగా లీనమై నృత్యము చేసిన కీ.శే. పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ ల కృషి కూడా ఈ నృత్య వికాసానికి తోడ్పడిందనే చెప్పాలి. కృష్ణానదీ తీరాన కృష్ణాజిల్లాలో చిన్న కుగ్రామం కుచిపూడిలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ కళ నేడు విశ్వవ్యాప్తమై కూచిపూడి నాట్య ప్రదర్శనం జరుగని పూట ఉండబోదు అనే స్థాయికి చేరిన ఈ కళాభివృద్ధి వెనుక పైన పేర్కొన్న వారితో పాటు ఎందరో! ఎందరెందరో!! మహానుభావులు ఈ కళను ఉన్నత స్థాయికి చేర్చి ఖండతరాలు దాటించారు.

తొలి నాళ్ళలో భృకుంస నృత్యం (స్త్రీపాత్రలు వేసి ఆడే పురుష నృత్యం) గా మాత్రమే ఉన్న ఈ కూచిపూడి నాట్యం రాను రాను ప్రముఖులెందరో చేసిన మార్పులతో మహిళా నృత్య కళాకారిణి లు కూడా ఈ నాట్య రీతిని ఔపోసన పట్టి ప్రసిద్ధి చెందారు.అంతేకాదు పద్మ శ్రీ,పద్మ భూషణ్ అవార్డులు పొంది కళకే వన్నెలద్దారు.

సంపూర్ణ సమాహార కళా స్వరూపం అయిన ఈ కూచిపూడి నృత్యంలో సంగీతం, సాహిత్యం, శిల్పం, చిత్రలేఖనములతో పాటు మరిన్ని సలలిత కళా రూపాలను ఇముడ్చుకుని విశ్వం లోనే సమున్నత స్థానం పొందింది ఈ కళ. నాట్య శాస్త్ర కోవిదులు భరతముని నిర్వచించినట్లు

" నతచ్చాస్త్రం నతశిల్పం నాసా విద్యాకళా!

నాసా యయెగో నసాకరణం నాత్యేస్మిన్యన్న దృశ్యతే!! " అనగా శాస్త్రం, శిల్పం, విద్యలు, కళలు, యోగము వంటివన్నీ నాట్యంలో నిలకడగా ఉన్నట్లు భరత ముని పేర్కొన్నారు. అయితే ఆనాటి కాలంలో వేదాలను చదువుకునే విషయంలో కొందరికే అవకాశం ఉన్నందున వేదాలు అందరికి పరిజ్ఞానం కలిగించాలనే సంకల్పంతో ఋగ్వేద, యజుర్వేద, సామ వేద, అథర్వణ వేదాలనుండి సారాన్ని గ్రహించి నాట్యాన్ని "పంచమ వేదం" గా భరత ముని నిర్వచించారు. భారతావనిలో నాట్యం అనాదిగా వున్నా అదొక సాంప్రదాయాన్ని, నిర్దిష్టమైన పద్ధతులను నాట్య శాస్త్రంలో భరతులవారు పేర్కొన్న సూత్రావళిని నియమబద్ధంగా,యధాతథంగా ప్రయోగించి నృత్య ప్రదర్శనలు ఇచ్చేది సమకూర్చుకున్నది ఒక్క కూచిపూడి నాట్యం మాత్రమే అని చెప్పటం లో ఏమాత్రం మోహమాటంలేదు.అలాంటి ఉత్కృష్ట కళ కూచిపూడి నాట్యంని సమున్నత స్థాయికి చేర్చటానికి ముఖ్య కారణభూతులు 13 వ శతాబ్దికి చెందిన కూచిపూడి అగ్రహారానికి చెందిన సిద్ధేంద్ర యోగి అని చెప్పాలి. వీరి కాలాన్ని ఆలంబనగా చేసుకుని మూడు దశలుగా అనగా తొలి,మలి, ఆధునిక



కూచిపూడి నాట్య భంగిమలో ప్రముఖ నటి మంజుభార్గవి



కుచిపూడి నృత్య నాటిక "భామాకలాపం"లో సత్యభామ శ్రీకృష్ణులు

దశలుగా విభజించి తొలి దశలో సిద్ధేంద్రుని వెనుక కాలాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రాగ్సిద్ధేంద్ర యుగమని,ఆయన జీవించిన కాలాన్ని సిద్ధేంద్ర యుగమని,అనంతరం 14,15 శతాబ్దాలను కేళికా యుగంగాను,16 శతాబ్దం నృత్య నాటిక యుగం,17,18 శతాబ్దంలలో యక్షగాన యుగం,19 శతాబ్దంలో భాగవతులు రామయ్య యుగ మని, 20 శకం పూర్వార్థం అంతా వేదాంతం లక్ష్మీనారాయణ యుగంగాను, ప్రస్తుత కాలాన్ని పద్మభూషణ్ కీ.శే వెంపటి చిన సత్యం యుగంగా విభజించి కీర్తించాలి.క్లుప్తంగా వివరించాలంటే ఈ ఎనిమిది మహనీయుల యుగాల్లోనూ కూచిపూడి నాట్య చరిత్ర,దాని సంస్కృతి అంచెలంచెలుగా ఎదుగుతూనే ఉన్నది. అంటే నృత్తముగా పుట్టి, నృత్యంగా మారి,నాట్యమై సంపూర్ణత్వాన్ని పొందినది ఈ కూచిపూడి నాట్యకళ.ఈ క్రమంలో కూచిపూడి నాట్యం క్రమ వికాస స్థితికి చేరి "రూపకాలు, కలాపాలు, కేళికలు, నృత్య నాటకాలు, యాక్షగానాలు, నృత్య రూపకాలు,ఏకాపాత్ర కేళికలు, యుగళ నర్తనాలు,బృంద నృత్యాలు, వ్యంస్థాశాలు అనే దశ ప్రక్రియలుగా విస్తృపరుచుకుని ప్రపంచ నలుమూలలకి విస్తరించింది.ప్రస్తుతం ఈనాట్య కళ జన్మస్థానం కుచిపూడిలో రాష్ట్ర ప్రభుత్వము ఈ నాట్య కళ ను ప్రపంచంలో మరింత ప్రఖ్యాతి పెంపొందించేందుకు శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య అకాడమీ ని ఏర్పాటు చేసి కళా రీతులు ఉట్టిపడేలా భవన నిర్మాణాలు చేసి నాట్యం, యక్షగానం,తదితర కోర్సుల్లో సర్టిఫికెట్ , డిప్లామా,ఎం.ఏ (కూచిపూడినృత్యం)లలో అనేక ప్రాంతాల నుండి విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతున్నారు. అకాడమీ ప్రిన్సిపాల్ డా. వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో అంకిత భావంతో ఇస్తున్న శిక్షణలో భాగంగా నిత్యం చిరు మువ్వల సవ్వడి తో మార్మోగుతున్న ఈ కుచిపూడిలోని శ్రీ సిద్ధేంద్రయోగి నాట్య కళాపీఠంని ప్రతి వారు ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల కళా ప్రియులు చూసి తీరాల్సిందే.ప్రభుత్వం కూడా ఈ గ్రామాన్ని ఒక పర్యాటక కేంద్రంగా ఏమాత్రం జాగు చెయ్యకుండా అభివృద్ధి చెయ్యాల్సి ఉంది.

# ప్రతి శాఖ డి.డి.ఓ నమోదు కావాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రతి శాఖ డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు ఖజానాలో నమోదు కావాలని, టాన్ (టి.ఏ.ఎన్) నంబర్లు విధిగా పొందాలని జిల్లా ఖజానా, గణాంక శాఖ అధికారి కవిటి మోహన రావు అన్నారు. సి.ఎఫ్.ఎం.ఎస్, పే రోల్, ఖజానా ప్రక్రియ ద్వారా జరుగుతున్న చెల్లింపులపై డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారుల(డిడిఓలు)తో జిల్లా ఖాజానా కార్యాలయంలో గురు వారం సమావేశం నిర్వహించారు. 2018 సంవత్సరంలో సి.ఎఫ్.ఎం.ఎస్ విధానం అమలు ప్రారంభం అయిందన్నారు. ఈ విధానం మరింత సమర్ధవంతంగా అమలు చేయుటకు, వేగంగా చెల్లింపులు చేయుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఇందుకు మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. సిపిఎస్ ఉద్యోగులు తమ వివరాలను ప్రతి మార్చి 31 నాటికి పరిశీలించుకోవాలని ఆయన చెప్పారు. వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే స్పందించి పరిష్కారం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలు ఖజానా శాఖకు తెలియజేయాలని కోరారు. నాలుగవ తరగతి ఉద్యోగుల జి.పి.ఎఫ్ వివరాలు నమోదును పరిశీలించుకోవాలని సూచించారు. ప్రతీ ఉద్యోగి తన వ్యక్తిగత మొబైల్ ను అనుసంధానం చేసుకోవాలని ఆయన కోరారు. పింఛనర్ల వివరాలు అందించాలని ఆయన కోరారు. కొన్ని సందర్భాల్లో పింఛనర్లు మృతి చెందినా వివరాలు అందించటం లేదని ఆయన చెప్పారు. జీతాల బిల్లులతో కలిపి ఇతర బిల్లులు సమర్పించరాదని ఆయన అన్నారు. ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న ఉద్యోగులు ప్రతి నెల జీతం నుండి కొంత మొత్తాన్ని చెల్లింపు చేయడం ఉత్తమమని ఆయన పేర్కొన్నారు. పలువురు డి.డి.ఓలు మాట్లాడుతూ సి.ఎఫ్.ఎం.ఎస్, పే రోల్ కాకుండా అన్ని రకాల బిల్లులు ఒకే విధానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ఖజానా అధికారులు ఏ.మన్మథ రావు, కె.శ్రీనివాస రావు, సబ్ ట్రెజరీ అధికారి పి.ప్రసాద్, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డిడిఓలు), పింఛనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ, డిప్యూటీ డీఈవో పోస్టులను భర్తీ చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం గురువారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.విద్యాశాఖలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య కారణంగా గత 20 ఏళ్లుగా రెగ్యులర్ ఎంఈఓ, డిప్యూటీ డీఈవో పోస్టుల భర్తీ నిలిచి పోయిందన్నారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన కంటెంప్ట్ కేసు గౌరవ హైకోర్టులో పెండింగ్ లో ఉందన్నారు. ఇందువలన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో దాదాపు 274 ఎంఈఓ పోస్టులు,ఏభై కి పైగా డిప్యూటీ డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక్కో ఎంఇఓ మూడు, నాలుగు మండలాలకు ఇన్చార్జిలు గా వ్యవహరిస్తున్నారన్నారు. ఫలితంగా పాఠశాలల నిర్వహణ, సమగ్ర పర్యవేక్షణ కుంటు పడిందన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా మేనేజ్మెంట్ వారీగా ఎంఇఓ పోస్టులు భర్తీ చేసేందుకు విద్యాశాఖ పూర్వ కమీషనర్ వి. చిన వీరభద్రుడు హయాంలో రూపొందించిన నూతన అడహాక్ సర్వీస్ రూల్స్ ప్రపోజల్స్ నేటికీ ఆర్థిక శాఖ వద్ద పెండింగులో ఉన్న విషయాన్ని సామల గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో, సీఎం విద్యాశాఖ అధికారుల భర్తీకి చర్యలు తీసుకోవాలని రివ్యూ మీటింగ్ లో విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆదేశించడం హర్షణీయమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు సీఎం ఆదేశాలను అమలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సామల కోరారు.

# బాల సాహిత్యంలో ప్రముఖ బాలసాహిత్య వేత్త డాక్టర్ పత్తిపాక మోహన్ ఎంపిక



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తెలంగాణలోని సిరిసిల్ల ప్రాంతానికి చెందిన సుప్రసిద్ధ కవి బాల సాహితీవేత్త డాక్టర్ పత్తిపాక మోహన్, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఉపసంపాదకులు కి వరించడం హర్షనీయమని సాహితీ లహరి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు తెలియజేశారు, సత్య , అహింసా మార్గదర్శి మహాత్ముని పండిస్తూ పత్తిపాక మోహన్ బాలల కోసం రచించిన కవితా సంకలనమే బాలల తాత బాపూజీ అనే గేయ సంపుటి కి బాల సాహిత్య పురస్కారం లభించడం హర్షనీయమని డాక్టర్ శ్రీరాములు అభివర్ణించారు చిరు ప్రాయంలో గాంధీ చూపిన మార్గం పిల్లలకు మనసుకు హత్తుకునేలా మోహన్ రచించిన గేయాలు ఉన్నావని వీరు తెలియజేశారు, డాక్టర్ పత్తిపాక మోహన్ కి పార్వతీపురం సాహితీలహరి, తరపున శ్రీమతి మంచి పల్లి సత్యవతి జాతీయ పురస్కారం 2020 గాను ఈ పురస్కారం మరియు 6000 నగదు తో సత్కరించడం జరిగిందని పార్వతీపురంలో నేషనల్ బుక్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ శ్రీరాములు తెలియజేశారు, వీరికి సాహిత్య అకాడమీ పురస్కారం ఎంపిక చేయడం బహు శుభప్రదమని వీరు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని బాల సాహిత్య నిలయం, వ్యవస్థాపకులు మంచి పల్లి పార్థసారథి పార్వతీపురం బాల సాహిత్య వేత్తలు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలుబెలగాం భీమేశ్వరరావు నారం శెట్టి ఉమామహేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు

# నీటి పారుదల ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లా సూక్ష్మ నీటి పారుదల ప్రాజెక్టు (ఏపిఎంఐపి) ప్రాజెక్టు డైరెక్టర్ గా ఎల్.శ్రీనివాస రావు బాధ్యతలను స్వీకరించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా సూక్ష్మ నీటి పారుదల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చేలా రైతులకు మేలు చేకూర్చలని కలెక్టర్ సూచించారు. ఈయన నెల్లూరు ఉద్యాన వన అధికారిగా పనిచేసి పార్వతీపురం మన్యం జిల్లాకు సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారిగా వచ్చారు.

# యంగ్ అచీవర్స్ అవార్డుకు దరఖాస్తులకు నేడే చివరి రోజు

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రధాన మంత్రి యువ సాధకుల అవార్డు (పి.యం లియంగ్ అచీవర్స్ అవార్డు) కు దరఖాస్తులు సమర్పించుటకు శుక్రవారం చివరి రోజని జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఈ అవార్డులకు ప్రకటన విడుదల చేసిందన్నారు. ఈ నెల 26వ తేదీ లోగా దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. సెప్టెంబరు 11వ తేదీన పరీక్షను నిర్వహిస్తారని ఆయన చెప్పారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఉపకార వేతనం లభిస్తుందని వివరించారు. తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి రూ.2.50 లక్షలు మించకూడదని, 9వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థులు ఉపకార వేతనం పొందుటకు పరీక్ష వ్రాయుటకు అర్హులన్నారు. వివరాలు https://yet.nta.ac.in వెబ్ సైట్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలల్లో సీట్లు పెంచాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో అవసరమైనన్ని సీట్లు పెంచాలని గిరిజన సంక్షేమ సంఘంప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ గిరిజన సంఘం నాయకులు కోరారు.గురువారం ఐ టి డి ఎ కార్యాలయం వద్ద విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క పార్వతీపురం ఐటీడీఏ లోనే సుమారు రెండు వేల మందిగిరిజన విద్యార్థులు సీట్ల కోసం ధరఖాస్తు చేసుకున్నారని కేవలం ఆరు వందల వరకు మాత్రమే సీట్లు ఉండటం వలన పేద గిరిజన విద్యార్థులకు ఇంటర్మీడియట్ గురుకుల విద్య లేకుండా పోతుందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ,ఐటీడీఏ అదికారులు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీ లు గిరిజన గురుకుల కళాశాలల్లో సీట్లు పెంచటానికి చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ తరుపున కోరుతున్నం అన్నారు.

# పార్వతీపురం పట్టణ సమస్యలకు తక్షణ పరిష్కారం





**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం 4వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే అలజంగీ జోగారావు సారధ్యంలో నిన్నటి నుంచి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా తన దృష్టికి వచ్చిన రహదారి సమస్య పరిష్కారానికి వెను వెంటనే చర్యలు తీసుకోవడం తో గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా తూర్పు వీది చివరిలో గల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులుతో కలిసి ఘనంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా పరిష్కరించ తగ్గ సమస్యలను వెను వెంటనే చేపట్టడం జరుగుతుందని అనతికాలంలోనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం పట్టణ సమస్యలకు తక్షణ పరిష్కారం చేసి చూపిస్తున్నఎమ్మెల్యే

పార్వతీపురం పురపాలక సంఘం 4వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే అలజంగీ జోగారావు సారధ్యంలో నిన్నటి నుంచి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా తన దృష్టికి వచ్చిన రహదారి సమస్య పరిష్కారానికి వెను వెంటనే చర్యలు తీసుకోవడం తో ఎమ్మెల్యే చేతుల మీదుగా తూర్పు వీది చివరిలో గల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులుతో కలిసి ఘనంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా పరిష్కరించ తగ్గ సమస్యలను వెను వెంటనే చేపట్టడం జరుగుతుందని అనతికాలంలోనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సు కోసం నిరాహార దీక్ష



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఆర్ టి సి బస్సు కోసం నిరాహార దీక్షలు చేపడుతున్నట్లుసి పి యం పార్టీ జిల్లా సభ్యులు కొల్లి సాంబ మూర్తి, భవన కార్మిక సంఘం నాయకులుయామక గౌరు నాయుడు, గిరిజన సంఘం నాయకులు హిమరిక లక్ష్మం పేర్కొన్నారు.కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ సెంటర్ వద్ద నిరాహార దీక్షచేపట్టారు.పార్వతీపురం ఆర్టీసీ డీఎం మేనేజర్ పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోలేని పరిస్థితి లాభాలు వస్తే ఆర్టీసీ బస్సును వేస్తాం లేకపోతే నిలిపి వేస్తాం అంటూ పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్వతీపురం నుండి కూనేరు వెళ్లే రూట్లో నష్టాలు వస్తున్నాయంటూ రాత్రివేళ బస్సును నిలుపుదల చేయడం చాలా ఆ న్యాయం దీనివల్ల అటు ఒడిశా ఇటు ఆంధ్రాకు సంబంధించిన గిరిజన ప్రజలు రాత్రి 7 గంటల 30 నిమిషాలు దాటితే చాల ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు.కావున వెంటనే పార్వతీపురం నుండి కునేరు వెళ్లే రాత్రివేళ 9 గంటల 30 నిముషాల గాను నైట్ హాల్ట్ బస్సును వెంటనే వేసి ప్రయాణికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కేంద్రంలో పత్రికా విలేకర్ల సమావేశం గురువారం ఏర్పాటు చేసారు. గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంగా కరొనా వైరస్ వ్యాప్తి చెందే సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన లాక్డౌన్ గానూ అటు ట్రెయిన్లు ఇటు బస్సులన్నీ కూడా కొంతకాలం పాటు నిలుపుదల చేయడం జరిగిందని అయితే ఇలాంటి సందర్భంలో కరొనావైరస్ వ్యాప్తి తగ్గుముఖం పట్టిన సందర్భంలో అన్ని రూట్లులో ఆర్టీసీ బస్సు నైట్హాల్ట్ వేశారు తప్ప ఒక్క పార్వతీపురం నుండి కూనేరుకు వెళ్లే బస్సు వేయకపోవడం చాలా అన్యాయమన్నారు.ఈ బస్సు లేకపోవడం వల్ల రాత్రి ఏడున్నర గంటలు దాటితే పార్వతీపురం నుండి కునేరు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఈ విషయంపైనా పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ కి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చి చెప్పినప్పుడు కూడా ఏమాత్రం స్పందన లేదని కావున వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి నైట్ హాల్ట్ బస్సును పార్వతీపురం నుండి కునేరు వరకు వేయాలని కోరుతూ ఈ నెల 26 వ తేదీన కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ సెంటర్ వద్ద నిరాహార దీక్ష గిరిజన సంఘం సీపీఎం పార్టీ సీఐటీయూ ఆధ్వర్యాన రేపు అనగా శుక్రవారం చేస్తామని ఈ ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో ప్రయాణికులు పాల్గోవాలని నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ పోలినాయుడు రాము పాల్గొన్నారు.

# సోరెన్ సన్నిహితుడైన ప్రేమ్ ప్రకాశ్ ఇంట్లో ఈడి తనిఖీలు

ఏకే-47 రైఫిల్స్..బుల్లెట్లను ఈడీ షేప్‌లో పేర్చి.. ఆ ఫొటోలను రిలీజ్



**జార్ఖండ్:** సినీ, పొలిటికల్, స్పోర్ట్స్ నుంచి పోలీసుల దాకా, పబ్లిక్.. ప్రైవేట్ రంగాల్లో ఇప్పుడు సోషల్ మీడియా ప్రమోషన్ సాధారణం అయిపోయింది. ఆఖరికి అవగాహన కోసం కూడా ఈ ఫ్లాట్‌ఫామ్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో.. తామేం తక్కువ తీసిపోలేదని అంటోంది కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. తాజాగా బెంగాల్ టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి బెంగాల్ మాజీ మంత్రి పార్థా చటర్జీ సన్నిహితురాలి ఇంట్లో రూ.50 కోట్లకు పైగా రికవరీ చేసి.. ఆ నోట్ల కట్టలను ఈడీ అనే అక్షరాల షేప్‌లో పేర్చి.. ఆ ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసింది. అలాగే జార్ఖండ్‌లోనూ ఐఏఎస్ అధికారిణి పూజా సింఘాల్ అనుచరులు, సీఎం హేమంత్ సోరెన్ అనుచరుడు పంకజ్ మిశ్రా ఇళ్లలో దాడుల అనంతరం అలాగే నోట్ల కట్లను ఈడీ అనే అక్షరాలు వచ్చేలా పేర్చింది.తాజాగా సీఎం హేమంత్ సోరెన్ సన్నిహితుడైన ప్రేమ్ ప్రకాశ్ ఇంట్లో జరిపిన తనిఖీల్లో రెండు ఏకే-47 రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా.. రైఫిల్స్‌ను, బుల్లెట్లను ఈడీ షేప్‌లో పేర్చి.. ఆ ఫొటోలను రిలీజ్ చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలపై విమర్శలు వెల్లువెత్తుతున్నా.. తాము మాత్రం తమ విధులను సక్రమంగానే నిర్వహిస్తున్నామని, కావాలంటే తమ పని తీరును చూస్కోమంటూ ఇలా సోషల్‌మీడియా ద్వారా ఫొటోలను వైరల్ చేస్తోంది ఈడీ.

# అజ్ఞాతంలోకి పలువురు ఆప్ ఎమ్మెల్యేలు?

ఢిల్లీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్న ఆరోపణల మధ్య కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు అజ్ఞాతంలోకి వెళ్లారన్న వార్తలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముందు పలువురు ఎమ్మెల్యేల ఫోన్లు కలవటం లేదని, వారితో మాట్లాడలేకపోయినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో మొత్తం మంది ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరవుతారని ధీమా వ్యక్తం చేశారు ఆప్ నేత దిలీప్ పాండే. అయితే, 40 మంది ఎమ్మెల్యేలను లాగేసుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'ఎమ్మెల్యేలందరితో టచ్‌లో ఉన్నాం. బుధవారమే అందరికి సందేశాలు పంపించాం. ఫోన్లు కలవని వారికి సైతం సందేశాలు చేరుతాయి. మీటింగ్‌కు ఎమ్మెల్యేలంతా హాజరవుతారు.

40 మంది ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు బీజేపీ ప్రయత్నాలు చేపట్టింది' అని పేర్కొన్నారు దిలీప్ పాండే. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు ఉ?న్నారు. అయితే, పలువురు ఎమ్మెల్యేల ఆచూకీ లభించకపోవటంతో ఆప్ ప్రభుత్వం ఇబ్బందుల్లో పడినట్లు తెలుస్తోంది.మరోవైపు.. బీజేపీలో చేరే ఎమ్మెల్యేలకు రూ.20 కోట్లు ఇచ్చేందుకు కాషాయపార్టీ ఆఫర్ చేసిందని బుధవారం ఆరోపించారు సౌరభ్ భరద్వాజ్. అంతకు ముందు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సైతం బీజేపీపై ఆరోపణలు చేశారు. తనపై ఉన్న కేసులను ఎత్తివేయాలంటే బీజేపీలో చేరాలంటూ ఆఫర్ ఇచ్చారని, అందుకు తాను అంగీకరించలేదని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పలు వేదికల మీదుగా ఆరోపణలు చేశారు.

# బీజేపీ నెక్ట్స్ టార్గెట్ ఆప్ ప్రభుత్వమేనా ?

**న్యూఢిల్లీ:** నాన్ బీజేపీ ప్రభుత్వాల్లో ఒక్కోదాన్ని బీజేపీ కూల్చేస్తోంది. నాన్ బీజేపీ ప్రభుత్వాలను కూల్చేయటానికి బీజేపీ రెండు మార్గాలను అవలంభిస్తోంది. మొదటిది అధికార పార్టీ ఎంఎల్‌ఏల్లో చీలిక తీసుకురావటం. రెండోది అధికార పార్టీ ఎంఎల్‌ఏలను తమ పార్టీలోకి లాగేసుకోవటం. ఇక మూడో మార్గం అధికార పార్టీ లోని మంత్రులు ఎంఎల్‌ఏలపై కేసులు పెట్టి లొంగదీసుకోవటం. దేశవ్యాప్తంగా బీజేపీ పై మూడు పద్ధతులనే అవలంభిస్తోంది. కర్ణాటక మహారాష్ట్ర మధ్యప్రదేశ్ లో ఏమి జరిగిందనే విషయం అందరికీ తెలిసిందే.రాజస్థాన్లో కూడా తమ వ్యూహాలను అమలు చేయాలని అనుకున్నా సాధ్యం కాలేదు. ఝార్ఖండ్‌లో తన ప్రయత్నాలను పదే పదే చేస్తోంది. బెంగాల్లో తృణమూల్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లే ఉంది.ఈ నేపథ్యంలోనే తాజాగా ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని బీజేపీ టార్గెట్ చేసినట్లే అనుమానాలు పెరిగిపోతున్నాయి. నరేంద్ర మోడీకి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పంటిలో రాయిలాగ తయారయ్యారు. బీజేపీని ఎదిరించి మూడుసార్లు సీఎం అయిన కేజ్రీవాల్ ప్రభుత్వంపై రకరకాలుగా కేంద్రప్రభుత్వం కక్ష సాధింపులకు దిగుతోంది.

తాజాగా లిక్కర్ స్కాం జరిగిందని అందుకు కేజ్రీవాలే కీలక పాత్రధారిగా బీజేపీ ఆరోపణలు మొదలుపెట్టింది. ఒకవైపు ఇలా ఆరోపణలు చేస్తునే ఆప్ కు చెందిన నలుగురు ఎంఎల్‌ఏలపై వల విసిరిందట. ఆప్ లో నుండి తమ పార్టీలోకి చేరితే ఒక్కోక్కళ్ళకు రు.20 కోట్లు ఇస్తామని బీజేపీ ఆఫర్ చేసిందన్న ఆప్ ఎంఎల్‌ఏల ఆరోపణలు సంచలనంగా మారాయి. అయితే తమకు ఆఫర్ ఇచ్చిందెవరు పార్టీ మారాలని తమపై ఒత్తిళ్ళు తెచ్చిందెవరని మాత్రం ఆప్ ఎంఎల్‌ఏలు చెప్పలేదు.బహుశా ఈ విషయాలను ముందు ముందు వివరిస్తారేమో తెలీదు. ఏదేమైనా బీజేపీ ట్రాక్ రికార్డు చూస్తే మాత్రం ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేసేందుకు ప్రయత్నాలు మొదలైనట్లు అందరు అనుమానించటంలో తప్పేమీ లేదు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కేవలం బీజేపీ ప్రభుత్వాలు మాత్రమే ఉండాలన్న ఆలోచనే దీనికంతటికీ కారణం.

# జీవాలకు నట్టలు వివా నివారణ ఎంతో మేలు



**చీడికాడ, (విశాఖ సమాచారమ్):** చీడికాడ మండలం జైతవరం, అడవుల అగ్రహారం , దండి సురవరం గ్రామంలో జీవాలకు నట్టల నివారణ కార్యక్రమం జరిగింది. జైతవరం ఉప సర్పంచ్ వీ ఈర్ల చైతన్య నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలో ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు పాల సంఘం అధ్యక్షులు రెడ్డి బలరాం మంచాల మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ కురచా రామకృష్ణ వార్డు మెంబర్ శ్రీరాములు వాలంటీర్ చిన్న రమణ జీవాల రైతులు పశు వైద్య సహాయకులు m. శ్రీనివాసరావు సరగడం శేషు శరగడం గంగు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ కృషితో.. పేదల సొంతింటి కలను నెరవేర్చండి



**విజయనగరం:** పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికీ.. సొంతింటి కల నెరవేర్చుకోవాలని తాపత్రయం పడుతున్నపేద ప్రజల సంతోషానికి మధ్య వారథులుగా నిలవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులను ఉద్దేశించి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే పేర్కొన్నారు. సమన్వయంతో ముందుకెళ్లి పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నిర్మాణాలు జోరుగా సాగేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోరాదని.. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునే వరకు అహర్నిశలు శ్రమించాలని హితవు పలికారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై, ఓటీఎస్ ప్రక్రియ పురోగతిపై స్థానిక డీఆర్డీఏ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ ఇళ్ల నిర్మాణాల్లో మరింత ప్రగతి సాధించాలని రాహుల్ పాండే పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. మౌలిక వసతుల కల్పనలో ఉత్సాహం ప్రదర్శించాలని ఆశాజనక ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. ఇంటి నిర్మాణాలకు అవసరమైన వనరులు ఇసుక, సిమెంటు, ఇనుము నిర్ణీత కాలంలో అందజేయాలని, బిల్లుల ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని లేఅవుట్లలో తాజా పరిస్థితిపై రూపొందించిన నివేదికను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఒకే మాదిరి పురోగతి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటీఎస్ ప్రక్రియ ద్వారా సమకూరిన నిధులు, వాటి వినియోగం గురించి పీడీని అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రమణ మూర్తి, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేతన్న నేస్తం పథకం క్రింద జిల్లాలో 706 మందికి లబ్ధి



**విజయనగరం:** వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం క్రింద రాష్ట్రంలో అర్హులైన వైఎస్ ఆర్ నేతన్న నేస్తం" లబ్ధిదారులకు వరుసగా నాలుగవ ఏడాది ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా, పెడన మండలం తోటమూల గ్రామం నుండి గురువారం బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు జమ చేశారు.

ఈ కర్యంక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియం లో లైవ్ ఏర్పాటు గావించారు. ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, చేనేత శాఖ ఏ.డి మురళీ కృష్ణ, చేనేత కార్మికులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేసిన అనంతరం జిల్లాకు చెందిన 706 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 24 వేల రూపాయలు చొప్పున మొత్తం ఒక కోటి 81 లక్షల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు.

అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మీడియా తో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నేతన్నలకు వరుసగా నాల్గవ సారి కూడా ఆర్థిక సహాన్ని అందించడం ముఖ్య మంత్రి గారి చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. అంతే కాకుండా నేతన్నల శ్రమ, ఆరోగ్యాన్ని దృష్టి లో పెట్టుకొని వారికి 50 ఏళ్ళు నిండగానే పింఛన్ సదుపాయాన్ని క్లల్పించిన ముఖ్యమంత్రి కి బీసీ లందరూ అండగా నిలవాలని కోరారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేర్కోన్నారు. నేతన్న నేస్తం క్రింద అందిన ఆర్థిక సహాయం తో మగ్గాలు,అందుకు అవసరమైన యంత్ర సామగ్రిని కొనుక్కొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

గతంలో పనిచేసిన ప్రభుత్వం బలహీన వర్గాలను విస్మరించారని, బాధ్యత గా వ్యవహరించక పోవడం వలనే మరింత బలహీనులయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రజల మధ్యే ఉంటూ వారి అవసరాలను , సమస్య లను గుర్తిస్తూ పని చేస్తున్నామని, అందుకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్**
ఈ క్రింది టెండర్లు వెబ్‌సైట్: www.ireps.gov.in నందు అప్‌లోడ్ చేయబడినది.
టెండరు నెం.: 30225369A, తేదీ. 17.08.2022
పని పేరు: డీజిల్ ఆల్టర్‌నేటర్ సెట్ ఎలక్ట్రికల్ పవర్ అవుట్‌పుట్ 336 KW, 750 వోల్ట్, ఎసి, 3 ఫేజ్ కలిగినది వెంటిలేషన్ సిస్టమ్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ప్రొటెక్టివ్ డివైజ్‌లు మరియు అన్ని యాక్సెసరీస్, నాయిస్ రిడక్షన్ ఫీచర్స్ లేకుండా క్లాజు నెం. 15.30 ప్రకారం సప్లయి, ఇన్‌స్టలేషన్, కమీషనింగ్ మరియు టెస్టింగ్.అయితే RDSO స్పెసిఫికేషన్ నెం. RDSO/PE/SPEC/AC/0084-2008 (REV,1) లేదా తాజా ప్రకారం యొక్క క్లాజు నెం. 2.6 ప్రకారం రెసిడెన్షియల్ సైలెన్సర్ తోటి సప్లయి చేయాలి. భారతీయ రైల్వేలకు సప్లయి చేసే ఇంజన్ సప్లయి తేదీ నాటికి ఎమిషన్ తాజా వర్తించే CPCB నియమావళితో ఉండాలని తయారీదారులు గమనించాలి సప్లయిచేసే ఇంజన్ ప్రస్తుతం పవర్‌కారు నందు అమర్చిన KTA 19G5 ఇంజన్‌తో ఇన్‌స్టాల్ చేయాలి. G5 ఇంజన్ స్థానంలో కొత్త ఇంజన్ ఇన్‌స్టలేషన్ మరియు కమీషనింగ్‌నకు అవసరమైన మోడిఫికేషన్ పనులు సప్లయిదారుల పని స్వరూపంలో చేరి ఉంటాయి. 500 KVA ఆన్‌బోర్డు DA సెట్ కొరకు RDSO అనుమతించిన వనరులు మాత్రమే పరిగణలోనికి తీసుకోబడతాయి. పరిమాణం: 02 సెట్లు (RDSO వారిచే తనిఖీ).
మెటీరియల్ 60 దినములలోగా సప్లయి చేయాలి.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 14.09.2022న 1500 గంటలు
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-418/N/22-23


# శత శాతం పనులు గ్రౌండింగ్ కావాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** నాడు నేడు క్రింద మంజూరైన భవన నిర్మాణ పనులు శత శాతం గ్రౌండింగ్ కావాలని విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ ఆదేశించారు. విద్యాశాఖ మంజూరు చేసిన మన బడి నాడు నేడు పనుల పురోగతిపై స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్ తో కలసి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, అంగన్వాడి, పాఠశాల భవనాలు పనులు వేగవంతం చేయాలని సూచించారు. అందుకు అవసరమైన పాలనా అనుమతులు, రివాల్డింగ్ ఫండ్ జమ చేయాలని అన్నారు. లక్ష్యాల పూర్తికి పనుల వేగం పెంచాలన్నారు. స్కూల్ నిర్వహణ నిధులతో పాటశాలల మరామత్తులను చేపట్టేందుకు వినియోగించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా నాడు నేడు క్రింద మంజూరైన పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి డి. మంజుల వీణ, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ గౌరీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ ఓ.ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ జె. శాంతిశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పడమటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎంవిఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే గ్రామ దేవత శ్రీ పడమటమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వెంకటేశ్వరరావుకు ఆయన కుమారుడు సతీష్ కు ఆలయ నిర్వహకులు గ్రామ పొలిమేర నుండి మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పడమటమ్మ అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేసి ముత్యాల వెంకటేశ్వరరావుకు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువా కప్పి గజమాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ముత్యాల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పడమటమ్మ ఆలయం నిర్వాహ కమిటీ సభ్యులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యా గణపతి నవరాత్రి వేడుకలకు శ్రీకారం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో వేణుగోపాల స్వామి గుడి వీధిలో విద్యాగణపతి నవరాత్రి వేడుకలు ఈనెల 31వ తారీకు నుండి 10వ తారీకు వరకు నిర్వహించనున్నారు దీనికి సంబంధించి గురువారం ఉదయం 8.24 నెల నిమిషములకు స్థానిక విద్యా గణపతి నవరాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళ భక్త బృందంచే పందిరిలాట ముహూర్తం గావించారు. భక్తులు గణపతి నవరాత్రి వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తెలిసెట్టి వెంకటేశ్వరరావు స్థానిక వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
1. టెండరు ప్రకటన నెం. eT-North-WAT-14-2022, తేదీ. 19.08.2022
పని పేరు: వాల్తేరు డివిజన్ నందు రాయపూర్-విజయనగరం లైను పైన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/రాయగడ వారి పరిధిలో సీనియర్ సెక్షన్ ఇంజనీరు (పి.వే)/బొబ్బిలి పరిధి నందు పార్వతీపురం (IN)-డొంకినవలస (IN) స్టేషన్స్ మధ్యనున్న సెక్షన్‌లో బొబ్బిలి-సాలూరు సెక్షన్ కలుపుకుని పి.వే జోనల్ పనులు 30.09.2023 వరకు నిర్వర్తించుట.
సుమారు పని విలువ: ₹ 1,52,86,075.54. బిడ్ సెక్యూరిటీ: ₹ 2,26,400/-, పని పూర్తి చేయు కాలం: 30.09.2023 వరకు (పన్నెండు నెలలు)
2. టెండరు ప్రకటన నెం. eT-North-WAT-15-2022, తేదీ. 19.08.2022
పని పేరు: వాల్తేరు డివిజన్ నందు రాయపూర్-విజయనగరం లైను పైన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/రాయగడ వారి పరిధిలో సీనియర్ సెక్షన్ ఇంజనీరు (పి.వే)/రాయగడ మరియు పార్వతీపురం పరిధి నందు తెరుబలి (EX) -పార్వతీపురం (IN) మధ్యనున్న సెక్షన్‌లో పి.వే జోనల్ పనులు 30.09.2023 వరకు నిర్వర్తించుట.
సుమారు పని విలువ: ₹ 2,56,91,128.36. బిడ్ సెక్యూరిటీ: ₹ 2,78,500/-, పని పూర్తి చేయు కాలం: 30.09.2023 వరకు (పన్నెండు నెలలు)
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 13.09.2022న 1330 గంటలకు (రెండు టెండర్లు కొరకు)
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లుతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు
PR-414/N/22-23


# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం వివేకానంద కాలనీ 2వ సచివాలయం, 4వ వార్డు పరిధిలో శాసన సభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో తూర్పు వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురు వారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు కాని వారి వివరాలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. సచివాలయం పరిధిలో సమస్యల పరిష్కారానికి ముఖ్య మంత్రి రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేసారని ఆ మొత్తంతో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్ పర్సన్ కే.రుక్మిణీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మాజీ వైస్ చైర్మన్ బి జయబాబు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టారు

అస్తి : వాళ్లిద్దరూ మంచి స్నేహితులు.

పెద్దయ్యారు..పెళ్ళిళ్ళు అయ్యాయి వాళ్లకు..ఒకరు గోవింద్ ..ఇంకొకరు శ్రీనాథ్..

ఇద్దరి పుట్టిన ఊరు బాసర.. అక్కడే చదువు, సంస్కారం నేర్చుకున్నారు..

ప్రస్తుతం హైదరాబాద్ లో ఉద్యోగం ఇద్దరికీ.. గోవింద్ స్కూల్ టీచర్.

శ్రీనాథ్ కి సెక్రటేరియట్ లో ఉద్యోగం... ఏరా అంటే ఏరా అనే సాన్నిహిత్యం వాళ్ళది...

జీవితం మాత్రం శ్రీనాథ్ ని కొంచెం డబ్బున్న వాడిగా మార్చింది..గోవింద్ పిల్లలకు చదువు చెప్పుకుంటూ టీచర్ గా ఉండి పోయాడు..అద్దె ఇల్లు, సిటీ బస్ ప్రయాణం మామూలు విషయం గోవింద్ కి..కానీ ఎప్పుడూ తన స్థితి కి బాధ పడలేదు..

పెళ్లయిన తరువాత చాలా మార్పులు వచ్చాయి వాళ్ళ జీవితాల్లో...

గోవింద్ భార్య సరళ..పేదింటి అమ్మాయి.. గోవింద్ మేనమామ కూతురే.. అందలం ఎక్కాలని ఆశ సరళ కు..కానీ తీరేదెలా ?

ఎప్పుడయినా సరళ హంగులు, ఆర్భాటాలు కావాలని అడిగితే నవ్వి ఊరుకునే వాడు గోవింద్.. మన దేశం లో నూటికి 40 మందికి ప్రతి రోజూ తిండి లేదు..వాళ్ళతో పోలిస్తే మనం నయమే కదా అంటాడు..పాపం సరళ కోరికలు తీర్చలేనందుకు కొంచెం బాధ పడుతూ ఉంటాడు అప్పుడప్పుడు ఆడవాళ్లు తమ పక్కన వాళ్ళతో పోల్చుకుని తమ జీవితాలలో లేనివి ఏమిటో ఇట్టే తెలుసుకుంటారు... వాళ్లకు ఉన్న గొప్ప విషయాలను మాత్రం అంతగా పట్టించు కోరు.. ఇక్కడ కూడా అదే జరిగింది... సొంత ఇల్లు, సొంత కారు లేవని బాధ సరళకు శ్రీనాథ్ భార్య లక్ష్మి.. మంచి కుటుంబం నుండి వచ్చింది.. దాన ధర్మాలు చేయటం అలవాటు..దైవ భక్తి మెండుగా ఉంది...ఉన్న సంపద ను చూసి మిడిసి పాటు లేదు లక్ష్మికి... లక్ష్మి, సరళ కూడా స్నేహితులయ్యారు.

ఇళ్లకు రాక పోకలు కూడా బాగానే ఉన్నాయి... లక్ష్మి కి సరళ అమాయకత్వం బాగా నచ్చుతుంది.. పిచ్చి పిల్ల.. సంపదలు ఉన్నా , సఖ్యం మరియు సౌఖ్యం ఉండాలి జీవితం లో ..అదే చెప్పింది చాలా సార్లు.. నువ్వెన్నయినా చెప్పు లక్ష్మీ... డబ్బులున్న దారే వేరు..చిన్న చిన్న అవసరాలు కూడా తీర్చుకోలేని జీవితాలు ఎందుకు ? ఎవరికి ఉపయోగ పడినట్లు..

రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచాయి.. నలుగురూ పెద్దవాళ్ళయ్యారు...

అది ఆగస్ట్ నెల.. ఆ నెలలో శ్రీనాథ్ రిటైర్ అవుతున్నాడు...మరుసటి నెల సెప్టెంబర్ లో గోవింద్ రిటైర్మెంట్ ఆగస్ట్ 31 వ తారీకు రానే వచ్చింది..శ్రీనాథ్, లక్ష్మి ఇంటికి వచ్చి మరీ పిలిచారు.. రిటైర్మెంట్ ఫంక్షన్ కి రావాలని... పిలవక పోయినా గోవింద్ వెళ్ళేవాడే.. ఇప్పుడు సరళ కూడా వెంట వెళ్ళింది... శ్రీనాథ్ యూడీసీ గా రిటైర్ అయ్యాడు.. ఫంక్షన్ బాగా జరిగింది సెక్రటేరియట్ లో వాళ్ళ డిపార్ట్మెంట్ లో.. చాలా మంది శ్రీనాథ్ ని మెచ్చుకున్నారు..మంచి వాడు.. పని లో చురుకుదనం చూపించే వాడని.. అతను రిటైర్ అవటం డిపార్ట్మెంట్ కి తీరని లోటుగా గుర్తు చేసుకున్నారు..

స్నేహితుడి తరపున గోవింద్ మాట్లాడాడు... మరో జన్మంటూ ఉంటే శ్రీనాథ్ కి మళ్ళీ స్నేహితుడుగా పుట్టాలని..స్నేహానికి ప్రాణం ఇచ్చే శ్రీనాథ్ తనకు తన కుటుంబం లో మనిషని చెప్పాడు.. అందరూ ఆనందించారు...

ఆ రాత్రి దగ్గర్లో ఉన్న కామత్ హోటల్ లో భోజనం చేశారు శ్రీనాథ్, గోవింద్ కుటుంబాలు... చాలా రోజుల తరువాత సరళ బయట భోజనం చేసింది.. ఆమెకు నిజంగా అసూయగా ఉంది.. శ్రీనాథ్ ది మంచి ఉద్యోగం.. రిటైర్మెంట్ ఫంక్షన్ బాగా చేసారు..అందరూ పొగిడారు ఆయనను..

వచ్చే నెల లో తన భర్త గోవింద్ రిటైర్మెంట్ వుంది.. మామూలు స్కూలు టీచర్ గా చేరి ఇప్పుడు ఒక స్కూల్ హెడ్మాస్టర్ గా రిటైర్ అవుతున్నాడు.. అప్పుడు ఫంక్షన్ యెలా జరుగుతుందో ఏమో ?? శ్రీనాథ్ రిటైర్మెంట్ ఫంక్షన్ లా ఆర్భాటంగా ఎలాగూ జరగదు...కనీసం లో కనీసం తల దించు కోకుండా జరిగితే చాలు...అలా చాలా మంది దేవుళ్ళకు మొక్కింది..

రిటైర్మెంట్ రోజు దగ్గర పడుతున్న కొద్దీ సరళ లో ఆందోళన పెరిగి పోతూ వచ్చింది... ఇద్దరూ వెళ్లి శ్రీనాథ్ ని, లక్ష్మి నీ పిలిచారు ఫంక్షన్ కి..మనసులో మాత్రం, న్యూనతా భావం నిండి ఉండటం వలన , సరళ వాళ్లు రాక పోతే బాగుండునని చాలా సార్లు అనుకుంది.. గోవింద్ మాత్రం మామూలుగానే ఉన్నాడు.. మామూలు రోజుల్లాగే రిటైర్మెంట్ రోజు వచ్చింది..

ఆ రోజు మామూలు గా స్కూల్ కి వెళ్లి కొన్ని క్లాసులు కూడా తీసుకున్నాడు పిల్లలకు.... అదే తన ఆఖరి క్లాసు కావటం తో రుద్దమైంది ఆయన గొంతు.. కష్టం మీద క్లాసు కానిచ్చి స్టాఫ్ రూమ్ కి వచ్చాడు గోవింద్..

సాయంత్రం నాలుగు గంటలయ్యింది.. ఆ పాటికే సరళ ను , పిల్లలను తీసుకుని శ్రీనాథ్ వాళ్లు కూడా స్కూల్ కి వచ్చారు.

శ్రీనాథ్ కి చాలా సంతోషంగా ఉంది..గోవింద్ రిటైర్ అవుతున్నాడు.. వాడూ ,తను కలిసి ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ కాలం గడపాలి..ప్లాన్ వేసుకున్నాడు.

సరళ కు బెంగగా ఉంది..ముళ్ళ మీద కూర్చున్నట్లు ఉంది తనకు.. ఫంక్షన్ త్వరగా అయిపోతే బాగుండును..అనుకుంది.

తలవొంపులుగా ఫంక్షన్ జరుగుతుంది ..తను తట్టుకోలేదు...మామూలు స్కూల్ టీచర్ రిటైర్ అయితే కొన్ని వేలమంది, లక్షల మంది టీచర్లు ఉన్నారు భర్తీ చేయటానికి... టీచర్ రిటైర్మెంట్ అంత గొప్ప విషయం కాదు.. తొందరగా ముగించి ఇంటికి చేరుకోవాలని ఆరాటం సరళకు.. పిల్లలు కూడా వచ్చారు..తండ్రి రిటైర్మెంట్ చూడడానికి...

సరళ వాళ్ళను స్టాఫ్ రూం లో కూర్చో బెట్టారు..మిగతా టీచర్లు..

అప్పటి వరకూ పెద్దగా జనం లేరు . విద్యార్థులు , టీచర్లు అందరూ కలిసి ఒక వంద మంది ఉంటారు.. వాళ్ళు రోజూ స్కూల్లో ఉండే వాళ్లే కదా.. సరళ కు పెద్దగా సంతోషం కలగ లేదు ... ఇంకో పది నిముషాలకు ఫంక్షన్ మొదలవుతుందనగా ...ఎక్కడినుండి వచ్చారో..దాదాపు ఇంకో వంద మంది పైనే జనం వచ్చారు..వాళ్లు పిల్లల బంధువులని తెలిసింది...

ఫంక్షన్ ఆరుబయట చెయ్యాలని నిర్ణయం చేశారు...అందరూ కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు..చాలా మంది నుంచునే ఉన్నారు...ఫంక్షన్ అయ్యేంత వరకూ.. ఎక్కడి నుండో పల్లకీ ని తీసుకు వచ్చారు... మాస్టారు గోవింద్ ను పిల్లలు పల్లకీ లో కూర్చుండ బెట్టారు.. కొంత మంది టీచర్లు, పిల్లల బంధువులు పల్లకీ మోయటానికి సిద్ధ పడ్డారు... సరళ కు అంతా కల గా ఉంది... పల్లకీ లో గోవింద్ ని కూర్చో బెట్టి లేప బోతుండగా ఎవరో అరిచారు..

మాస్టారి గారి ధర్మ పత్ని ని కూడా పల్లకీ లో కూర్చో బెట్టాలని.. అందరి బలవంతం మీద పల్లకీ లో కూర్చుంది సరళ.. గోవింద్ తో...పెళ్లి రోజు తరువాత మళ్లీ ఇన్నాళ్ళకు...పల్లకీలో ఎక్కడం.. సరళ కు సంతోషం తో కళ్ల వెంట నీళ్ళు వచ్చాయి..

పల్లకీ లేచింది..చిట్టి చేతులతో పిల్లలు కూడా పల్లకీ మోస్తున్న వాళ్ళకు సాయపడుతున్నారు.. ఆ దృశ్యం మనోహరం గా ఉంది.. కాలం కొన్ని క్షణాలు అలా ఆగిపోతే బాగుండునని అనిపించింది సరళ కు.. గోవింద్ కి భాధ గానూ, సంతోషం గానూ ఉంది..పిల్లలూ జాగ్రత్త .. మీరు ఇబ్బంది పడకండి అంటూ వాళ్ళను వారిస్తున్నాడు..అయినా వాళ్లు వినటం లేదు.

ఇంతలో పల్లకీ ని దింపారు.. ఎందుకో అర్థం కాలేదు సరళ కు, గోవింద్ కు...

కారు దిగి నెమ్మదిగా వచ్చి నమస్కారం చేశాడు గోవింద్ కి ఆ వచ్చినాయన... గోవింద్ కాళ్ళకు దండం పెట్టాడు.. ఆ వచ్చినాయన జిల్లా ఎస్పీ గారు.. వెంట పది మంది పోలీసులు.. ఈ లోపల ఇంకో కారు వచ్చి ఆగింది.. వచ్చింది జిల్లా జడ్జ్ గారు..ఆయన కూడా తన వాళ్ళతో వచ్చారు..

జిల్లా ఎస్పీ, జడ్జ్ గారు, మిగతా వాళ్ల పల్లకీ మోస్తుండగా నిర్ణీత స్థలానికి చేరారు.

నీళ్ళు, కాళ్ళు కడిగే ఇత్తడి పళ్ళెం వచ్చాయి...ఎక్కడి నుండో... ఎస్పీ, జడ్జ్ గార్లు గోవింద్ మాస్టారి కాళ్ళు కడిగి తల మీద చల్లుకున్నారు... కొంత మంది ఆడవాళ్ళు హారతి ఇచ్చారు గోవింద్ కి, సరళ కు.. ఆ రోజు పూల వాన కురిపించారు అందరూ వారిద్దరి మీద..

పిల్లలు మాస్టారు గోవింద్ గారి గురించి మాట్లాడుతూ ఏడ్చేసారు.

ఇంచుమించు టీచర్ల పరిస్థితి కూడా అంతే..అందరి కళ్ళు చెమ్మగిల్లాయి.. జిల్లా ఎస్పీ,జడ్జ్ కూడా మాట్లాడారు. తమ జీవితం లో తాము సాధించిన విజయాలు అన్నీ గోవింద్ మాస్టారి వలనే అని గర్వంగా చెప్పారు.. ఆయన పక్కన కూర్చోవటం కూడా వాళ్లకు మనస్కరించక నుంచునే ఉన్నారు..చాలా సేపు...

అప్పటి వాతావరణం చెప్పటం కష్టం.. శ్రీనాథ్ సంతోషం చెప్పనలవి కాదు..తన స్నేహితుడికి జరుగుతున్న గొప్ప గౌరవం..అది.. వాడికి జరిగినా తనకూ జరిగినట్లే.

శ్రీనాథ్ మాట్లాడుతూ చెప్పాడు..ఇక్కడున్న ఇన్ని వందల మంది లో తనొక్కడే గోవింద్ ని ఆప్యాయంగా ఒరేయ్ అని పిలువ గల అర్హత కలవాడవటం సంతోషంగా ఉందని అన్నాడు..

చివరగా గోవింద్ మాట్లాడాడు.. పిల్లలందరికీ నా ఆశీస్సులు... ఒకప్పటి నా విద్యార్థులు ఈ నాడు జిల్లా కు జడ్జ్ గానూ, ఎస్పీ గానూ ఉండటం తనకు ఎంతో సంతోషంగా ఉందని ..ఇలా పిల్లల్ని మంచి ఉన్నత స్థితి లో చూడటం తనకు గర్వ కారణం అనీ, ఈ పిల్లలే తన ఆస్తి ,ఐశ్వర్యం , వీళ్ళే నా సర్వస్వం అంటూ ...మాట్లాడలేక పోయాడు.

నాకు ఇంత గొప్ప వరం ఇచ్చిన భగవంతుడిని కోరేదొకటే అన్నాడు.. నా పిల్లలందరికీ మంచి భవిష్యత్తును, దీర్ఘాయువును ఇమ్మని కోరాడు..

పిల్లలను పట్టుకోవడం ఎవరి తరం కాలేదు..అంతలా అభిమానించారు గోవింద్ మాస్టారును..

ఫంక్షన్ ముగిశాక అందరూ కలిసి వచ్చి గోవింద్ ని ఇంటి వరకూ దిగ బెట్టారు....వెళ్ళలేక వెళ్ళారు పిల్లలందరూ...

ఆ రోజు రాత్రి శ్రీనాథ్ , లక్ష్మి వారి పిల్లలూ గోవింద్ ఇంట్లోనే ఉండి పోయారు...

భోజనాలు అయిన తరువాత గోవింద్ పాతికేళ్ల కొడుకు సుబ్రహ్మణ్యం, తల్లితో అన్నాడు... నాన్న గారికి ఇంత ఆస్తి ఉందని నాకు ఇంత వరకూ తెలియదమ్మా. నాకూ ఇంత వరకూ తెలియదురా అన్నది సరళ ఎంతో సంతోషంగా శ్రీనాథ్ కల్పించుకుని అన్నాడు..

వీడు కుబేరుడికి ఏం తీసిపోడు.. మనః స్ఫూర్తిగా చెపుతున్నాను..

సరళ గోవింద్ వంక చూసింది.. గోవింద్.. మనకు ఈ సంపద చాలు సరళా ఈ జన్మకు ... అన్నాడు..

ఆకాశం లో ఒక మెరుపు మెరిసింది.. గురువులు పూజ్య నీయులు .. వారు ప్రోగు చేసుకున్న ఆస్తి పిల్లల అభిమానమే... అన్నట్లుగా.

# "వై.యస్.ఆర్ నేతన్న నేస్తం" సాయం విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.యస్.ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా నాలుగవ విడత నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృష్ణ జిల్లా పెడన నుండి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 80,546 మంది నేతన్నలకు రూ.193.31 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 17 మంది వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకంకింద రూ. 4,08,000 లబ్ధి చేకూరింది.

కాగా వై.యస్.ఆర్ నేతన్న నేస్తం లబ్ధి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 4,08,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులుతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ యాదవ్, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత , జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ అధికారి మురళి కృష్ణ , ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ వారు మట్టి గణపతి విగ్రహాన్ని వాడాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు, గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ప రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని రంపచోడవరం మెయిన్ బజార్లో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణి కార్యక్రమం గిరిజన మోర్చా కోశాధికారి భి భారతి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో రంపచోడవరం మండల అధ్యక్షులు బాలురెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఈకా బుల్లికొండయ్య,జిల్లా ఉపాధ్యక్షులు సోళ్ల బుజ్జిరెడ్డి సమక్షంలో 500 విగ్రహాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిగా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితికి పూజకు అందరూ మట్టి విగ్రహాలు వాడి పర్యావరణ పరిరక్షించాలని, భారతీయుల ఐక్యత కోసం బాల గంగాధర్ తిలక్ మొదటగా వినాయక చవితి పండగ నిర్వహించరన్నారు, భారత్ మాతకి జై, జై బాల గణపతి ,మట్టి విగ్రహాలు వాడుదాం పర్యావరణ కాపాడుదాం అన్ని నినాదం చేయించడం జరిగింది.పర్యావరణం తో మమేకం అవటానికి వినాయక చవితి దోహధ పడుతుంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ రంపచోడవరం నియోజకవర్గ కన్వీనర్ టి సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు టి బాబురావు,దేవి పట్నం మండల అధ్యక్షులు కె కృష్ణారెడ్డి మరియు ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్టోబరు నుంచి శతశాతం చెత్త సేకరణ



**విజయనగరం:** ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం అక్టోబరు నాటికి శతశాతం జరగాలని, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ శాంతి ప్రియ పాండే ఆదేశించారు. దీనికోసం ఇప్పటినుంచే అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, గ్రామ కార్యదర్శులకు స్థానిక జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ శాంతి ప్రియ పాండే మాట్లాడుతూ, జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా చేపట్టిన క్లాప్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి కి ఎంతో ప్రియమైనదని పేర్కొన్నారు. ఇది సంపూర్ణంగా విజయవంతం కావాలంటే, ప్రజల దృక్పథంలో మార్పు తేవాలని, అందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం సుమారు 60 శాతం ఇళ్ల నుంచి మాత్రమే చెత్త సేకరణ జరుగుతోందని, అక్టోబరు నాటికి శతశాతం జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతీ ఇంటికీ రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగిందని, వాటిని సక్రమంగా వినియోగించేలా చైతన్య పరచాలన్నారు. ప్రతీ ఇంటినుంచి చెత్తను సేకరించడంతోపాటు, వాటిని తడిచెత్త, పొడిచెత్తగా విభజించి, తడిచెత్తనుంచి సేంద్రీయ ఎరువును తయారు చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని, అవి లేనిచోట తాత్కాలిక ఏర్పాట్లు ద్వారానైనా ఎరువును ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. సేకరించిన ప్లాస్టిక్‌ను నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా రూపొందించాలని సూచించారు.

సిరా (సర్వైలెన్స్ ఇన్‌ఫర్‌మేషన్ రెస్పాన్స్ అనాలసిస్) ప్రాధాన్యతను కమిషనర్ వివరించారు. పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడం ఎంత ముఖ్యమో, వాటిని జెఎస్ఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న లోపాలను తొలగించడానికి పలు సూచనలు చేశారు. పారిశుధ్యం అన్నది ఒక అత్యవసర కార్యక్రమని, ఇది సాంకేతిక పద్దతుల్లో చేయాలే తప్ప, సొంత పద్దతులను అవలంబించవద్దని సూచించారు. ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయడం, వీడియో కాల్ ద్వారా పర్యవేక్షించడం, సిటిజన్ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించడం చేయాలన్నారు. తరచూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, పారిశుధ్య కార్యక్రమాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలను దత్తత తీసుకొని పారిశుధ్యాన్ని పర్యవేక్షించాలన్నారు. ఎంపిడిఓలు కనీసం రెండు నుంచి మూడు గ్రామాలను, ఈఓపిఆర్డీలు, డిఎల్‌పిఓలు ఐదు గ్రామాలను, డిపిఓ, జెడ్‌పి సిఇఓలు రెండు గ్రామాలు చొప్పున దత్తత తీసుకోవాలని కోరారు. గ్రామ కార్యదర్శులు తాము పనిచేస్తున్న గ్రామాలను దత్తత గ్రామాలుగా భావించి, అంకితభావంతో పారిశుద్య కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

ఈ వర్క్‌షాపులో జిల్లా పంచాయితీ అధికారి ఎస్.ఇందిరా రమణ, జెడ్‌పి డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా జెడ్‌పి సిఇఓ రావాడ రామన్, పంచాయితీ అధికారి వి.రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అగ్రి గోల్డ్ బాధితులు చలో విజయవాడ భారీ సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సెప్టెంబర్ నెల 6వ తేదీన చలో విజయవాడ అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందన ప్రదర్శనకు బాధితులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు కోరారు. సెప్టెంబర్ 6వ తేదీన చలో విజయవాడ కార్యక్రమంపై పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు ఆక్రందన ప్రదర్శన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరావు సారధ్యంలో విజయవాడలో జరిగే ఆక్రందన ప్రదర్శనలో బాధితులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గత ఏడున్నరేళ్ళుగా ఎన్నో పోరాటాలు చేసి పోలీసు స్టేషన్ లలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్లు నమోదు చేయడం,10వేలు, 20వేల రూపాలయల లోపు వారికి కొంతమందికి డబ్బులు ఇప్పించడం, మరణించిన బాధిత కుటుంబాల వారికి రు.5లక్షల చొప్పున ఎక్స్ గ్రేసియా ఇప్పించడం, అసోసియేషన్ ఉద్యమాల ద్వారా సాధించుకున్నామని అన్నారు. నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు విజయవాడ హనుమంతరాయ గ్రంధాలయంలో జరిగిన దీక్షల వద్దకు వచ్చి మాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజులలో రూ.1183కోట్లు ఇచ్చి రూ.20వేల లోపు వారికి మిగిలినవారికి 6నెలలల్లో డబ్బులు చెల్లిస్తానని, చనిపోయిన వారికి 10లక్షల చొప్పున ఎక్స్ గ్రేసియో ఇస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు ఏమీ చేయకపోవడం, ఒక వ్యక్తికి ఒక బాండ్ చొప్పున్న 10వేలు, 20వేల రూపాయల లోపు వారికి అదీ కొంతమందికి మాత్రమే డబ్బులు ఇవ్వడం జరిగిందని, బాధితులందరికీ పూర్తిన్యాయం జరగాలని కోరుతూ విజయవాడలో సెప్టెంబర్ 6వ తేదీన జరిగే అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందన ప్రదర్శనలో జిల్లాలోని బాధితులందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాల్సిన అవసరం బాధితులందరిపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మారోజు వెంకటరావు, బాసిగాన వెంకటరమణ (చిరు), సాయిరాం, పి. కామేశ్వరరావు, పురుషోత్తం, రామారావు మహారాణా, సురేష్ కుమార్ పండా, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పిఓ అర్.గోపాల్ కృష్ణ అన్నారు. గురువారం శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, తలారిసింగ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,గిరిజన విలేకరుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో సేవాభావంతో వైద్య సేవలందించడానికి ముందుకు వచ్చిన రెడ్ క్రాస్ బృందాన్ని, గిరిజన విలేకరుల సంఘం ప్రతినిధులను అయన అభినందించారు. గిరిజనులు సేవలందించడానికి ముందుకు వచ్చిన వారిని ఎప్పుడూ ప్రోత్యహిస్తామని అన్నారు.

ముందుకు రావడం చాలా ఆనందయాకమని మరింతగా సేవలు అందించాలని, తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటుందని అన్నారు. ప్రత్యేకంగా మీడియా ప్రతినిధి, రెడ్ క్రాస్ సభ్యులు సూర్యారావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ గంగరాజు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సభ్యులు లోహితస్, రాజు, మీడియా బృందం, సునీల్, పారిజాతం, శంకర్, మహేష్, వైద్య బృందం డా. వి. బిందు, ఎం. మౌనిక, ఏ. గణష్, జి. ప్రవీణ్, అనురాధ, లలిత, అప్పన్న, సిబ్బంది,నాగరాజు, భూపతి, బుజ్జి, విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయులు మంజుల, జాన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం కొయ్యూరు మండలం బంగారంపేట గ్రామ సచివాలయం పరిధిలో బలుసుకూరు పాకలు, రాజుపేట, గుమ్మల పాలెంలి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు తిరుగుతూ ఈ మూడేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. 162 గడపలను ఆమె సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు ఏ విధంగా ఉందన్న విషయంపై లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. లిపాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించడంపై స్థానికుల హర్షం వ్యక్తం చేశారు. వెళ్లిన ప్రతిచోటా గౌరవ శాసనసభ్యుల శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి కి సాదర స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంత ఉత్తమ పాలన అందించారో 2024 లో కూడా ఆయననే మనమంతా ముఖ్యమంత్రిగా చేసుకుంటే ఇంతకు మించిన మంచి పాలన చూడగలుగుతామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు,సర్పంచ్ కురుజు పెంటమ్మ , వైస్ సర్పంచ్ వనిగిరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గాది నాగమణి ,%జుఖుఎం% చైర్మన్ అప్పన గజ్జయ్యదొర ,కొప్పు రాజులమ్మ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి సత్తిబాబు బండి సుధాకర్, సర్పంచులు చందరావు, కూడా రాజబాబు, నత్తూరు సోమన్న దొర, పొట్టిగా పోతురాజు, జంప రాజకుమారి, కార్యకర్తలు నర్సి క్రిష్న,సత్యారావు,బంటు బుజ్జి,కొప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.